WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
శనివారం 30 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 243 | పేజీలు: 08 | వెల: రూ.2:00



## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

**చంద్రయాన్ మిషన్ కోసం కలసి పరిశోధనలు ప్రధాని పర్యటన సందర్భంగా రెండు దేశాల అంగీకారం**

న్యూఢిల్లీ,ఆగస్ట్29(సాక్ష్యం): అంతరిక్షరంగంలో గొప్ప విజయాలు సాధిస్తోన్న భారత్ కీలక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్ కోసం జపాన్‌తో కలిసి పనిచేయనుంది. ఇందుకోసం ఇరుదేశాల

మిగతా 2 లో..



## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

**వారిని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్ విచారణ చేపట్టిన సుప్రీం.. కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు**

న్యూఢిల్లీ,ఆగస్ట్29(సాక్ష్యం): లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

మిగతా 2 లో..

# ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి

### మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

### అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్

### నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలి

### విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చున్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉ ండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన

మిగతా 2 లో..



# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

### కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ

### ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్

### అసెంబ్లీలో కాళేశ్వరంపైనే ప్రధాన చర్చ

### కెసిఆర్ వస్తారా లేదా అన్నది అనుమానమే

**తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు.**

హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు. కాళేశ్వరంపై కమిషన్ నివేదికపై చర్చించడమే ప్రధాన అజెండాగా శనివారం నుంచి రాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం

మిగతా 3 లో..

## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

**నూతన జడ్జిలతో ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్**



న్యూఢిల్లీ,ఆగస్ట్29(సాక్ష్యం): జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ శు క్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు

మిగతా 2 లో..

## కమిషన్ చెల్లింపులో నిర్లక్ష్యం

### 1నుంచి రేషన్ షాప్‌ల బంద్!

### తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం

మిగతా 2 లో..

# జీఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

### రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి

### జీఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్

### జీఎస్టీ రేట్ రేషనలైజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

### రాష్ట్రాలు బలపడితేనే.. దేశం పటిష్టంగా ఉంటుంది

### జీఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి

### తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క డిమాండ్



న్యూఢిల్లీ,ఆగస్ట్29(సాక్ష్యం): కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1.5కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య

మిగతా 3 లో..



# 2లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

### భారీ వర్షాలపై అధికారుల నివేదికలు

### జిల్లాలో వరదల్లో కృషిచేసిన సహాయక బృందాలు

### 775 మందిని కాపాడిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్‌లు

హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): తెలంగాణలో భారీ వర్షాల కారణంగా 270 మండలాలు, 2,463 గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. వర్షాలతో వరి, పత్తి, మొక్కజొన్న, టమాట, కంది పంటలకు నష్టం వాటిల్లినట్లు- పేర్కొంది. మొత్తం 2,20,443 ఎకరాల్లో పంటలు దెబ్బతినట్లు- ప్రాథమికంగా అంచనా వేశామని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు జిల్లాలవారీగా పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు- వెల్లడించారు. నివేదిక ప్రకారం.. 1,09,626 ఎకరాల్లో వరి, 60,080 ఎకరాల్లో పత్తి, 6,751 ఎకరాల్లో సోయాబీన్,

మిగతా 2 లో..

## హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

- వరద నీటిలో లోతట్టు ప్రాంతాలు
- మూసీనదికి పెరిగిన వరద
- మంచిరేవ్ల వద్ద బ్రిడ్జిపై నుంచి ప్రవాహం
- ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేత
- కాళేశ్వరం వద్ద పోటెత్తిన గోదావరి
- పుష్కర ఘాట్లపై నుంచి వరద ప్రవాహం
- నగరంలో జంటజలాశయాలకు పోటెత్తిన వరద
- గేట్లు ఎత్తడంతో మూసీలోకి భారీగా వరదనీరు
- పలు మార్గాల్లో రాకపోకలు నిలిపివేత

హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): హైదరాబాద్‌లో మళ్లీ వర్షం దంచికొట్టింది. శుక్రవారం సాయంత్రం పలు చోట్లు- భారీ వర్షం కురిసింది. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, మణికొండ,

మిగతా 2 లో..

## ఎసిబికి చిక్కిన పంచాయితీ కార్యదర్శి

కరీంనగర్,ఆగస్ట్29(సాక్ష్యం): అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎన్ని దాడులు చేసినా.. ఎంత మందిని సస్పెండ్ చేస్తున్నా అవినీతి అధికారుల తీరు మారటం లేదు. చిన్న విషయానికి కూడా

మిగతా 2 లో..

## దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

### తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు

### శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు అవసరం

### పంచాయితీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు- ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు-, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు-, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు

మిగతా 2 లో..

# సంపాదకీయం

## రైతులకు దెబ్బమీద దెబ్బ !

ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లలో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు– తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేందప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.

## ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి


మొదటిపేజీ తరువాయి..

ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం–టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కం–టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టు–బడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు– విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. దీంతో లోతట్టు–ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. పలు చోట్ల రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండటంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు గత మూడు నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానలకు కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, తదితర జిల్లాలు ఆగమాగమయ్యాయి. వరద ప్రవాహంలో పలు గ్రామాలు, తండాలు నీట మునిగిపోయాయి. దీంతో చాలా మంది నిరాశ్రు లయ్యారు. ఎగువ నుంచి జంట జలాశయాలకు భారీగా వరద వస్తున్నది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు పూర్తిస్థాయిలో నిండటంతో జలమండలి అధికారులు ఉస్మాన్‌సాగర్ 8 గేట్లు ఎత్తారు. మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ.. నార్సింగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేసారు. మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. అప్రమత్తమైన అధికారులు నార్సింగి వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసివేశారు. సర్వీస్ రోడ్డు ఎంట్రీ–, ఎగ్జిట్‌ను మూసివేడంతో మంచిరేవుల–నార్సింగి మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని అధికారులు సూచించారు. ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 900 క్యూసెక్కుల



వరద వస్తున్నది. దీంతో ఎనిమిది గేట్లు– ఎత్తి 4,096 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులు. ప్రస్తుతం 1789.45 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా హిమాయత్‌సాగర్ జలాశయానికి 800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో 3 గేట్లు– ఎత్తి 2,300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు. కాగా, ప్రస్తుతం 1762 అడుగులు నీటిమట్టం ఉన్నది. భారీ వర్షాలకు మరోసారి గోదావరిలోకి వరద పోటెత్తింది. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఇక్కడ వరద మొదటి ప్రమాదకర హెచ్చరిక స్థాయిని దాటింది. కాళేశ్వరంలో జ్ఞాన సరస్వతి, పుష్కర ఘాట్ల మెట్ల పైనుంచి వరద ప్రవహిస్తోంది. గోదావరి పరివాహక సమీప గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. మహదేవపూర్ మండలంలో పంట భూముల్లోకి నీరు చేరింది. అన్నారం, చంద్రుపల్లి, నాగేపల్లి, మద్దులపల్లి, పలుగుల, బలిజాపూర్ గోదావరి పరివాహక ప్రాంతాల్లోని వాగులు ఉప్పొంగడంతో వందల ఎకరాల పత్తి పంట నీట మునిగింది. రెండోసారి పత్తి పంటనష్టంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి 9,71,880 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో 85 గేట్లు– ఎత్తి 9,71,880 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో.. కురుస్తున్న వర్షాలకు నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. ఉస్మాన్ సాగర్ 8 గేట్లు– ఎత్తి 4100 క్యూసెక్కుల నీటిని, హిమాయత్ సాగర్ 3 గేట్లు– ఎత్తి 2300 క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేసినట్లు– అధికారులు తెలిపారు. నీటిని విడుదల చేయడంతో బాపుఘాట్, అత్తాపూర్, పురానాపూల్, చాదర్ఘాట్, మూసారంబాగ్ వద్ద వరద తీవ్రత పెరిగింది. దీంతో మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. జంట జలాశయాల గేట్లు– ఎత్తడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డుపై భారీగా వరద నీరు చేరింది. దీంతో రోడ్డును అధికారులు మూసివేశారు. జియాగూడ పురానాపూల్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో పురానాపూల్ నుంచి హైకోర్టుకు వెళ్లే వాహనాలను కార్వాన్ నుంచి దారి మళ్లించారు. కాగా, మూసారాంబాగ్ బ్రిడ్జ్‌పై కూడా.. మూసి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బ్రిడ్జిని మూసివేశారు. వరద ధాటికి బ్రిడ్జ్ పిల్లర్లు పూర్తిగా డ్యామేజ్ అయినట్లు– అధికారులు తెలుపుతున్నారు. అంబర్‌పేట్, దిల్‌షుక్‌నగర్ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మంచిరేవుల వద్ద కూడా మూసీ ఉధృతితో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసి వేశారు. దీంతో ఈ ప్రాంతంలో వహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



## 2లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

మొదటిపేజీ తరువాయి..

639 ఎకరాల్లో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. భారీ వర్షాలతో పలుచోట్ల చిక్కుకు పోయిన వారిని రెండు ఎన్డీఆర్ఎఫ్, ఆరు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. జిల్లాలో 14 ఆపరేషన్లు నిర్వహించి 775 మందిని కాపాడాయి. రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఇప్పకాయల వినయ్‌కుమార్(28) ఇంటి గోడ కూలి మృతిచెందారు. అతను గుండారంపల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. తన ఇంట్లోకి నీళ్లు రావడంతో.. రంధ్రం చేస్తుండగా గోడకూలి పైన పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. బీబీపేట జనగామ గ్రామానికి చెందిన కప్పెర రాజిరెడ్డి(60) బుధవారం సాయంత్రం ఎడ్లకట్టవాగులో గల్లంతయ్యారు. గురువారం ఆయన మృతదేహాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ బృందం వెలికితీశారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలోని ఎడ్లకట్ట వాగులో ఓ వ్యక్తి గల్లంతయ్యారు. ఇదే వాగులో కారులో వెళ్తున్న తండ్రీకొడుకులు వరదలో చిక్కుకున్నారు. వారిని కాపాడటానికి ప్రయత్నిస్తుండగా మధ్యలోనే కొట్టుకుపోయారు. కొద్దిదూరం వెళ్లాక చెట్టును పట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. జిల్లావ్యాప్తంగా 50కి పైగా పశువులు మృత్యువాతపడ్డాయి. కుండపోత వర్షాలతో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లోని పలు కాలనీలు ముంపునకు గురయ్యాయి. శ్రీరామసాగర్, స్వర్ణ ప్రాజెక్టుల నుంచి ఒకేసారి వరద నీరు దిగువకు వదలటంతో నిర్మల్ పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీ, ఇందిరానగర్, బోయవాడ, నటరాజ్‌నగర్, భాగ్యనగర్, ప్రియదర్శినీ నగర్, శాంతినగర్ కాలనీల్లోకి భారీగా వరద వచ్చి చేరింది. ప్రధాన వాణిజ్య ప్రాంతమైన శివాజీచౌక్‌లో భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలను పోలీసులు దారిమళ్లించారు.

## కమిషన్ చెల్లింపులో నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

చేసినట్లు– గొప్పలు చెప్పకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు–, సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన గురువారం సివిల్ స్లపై భవన్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి డి రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు, రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గన్ని బ్యాగ్స్ డబ్బులు రావడంలేదన్నారు. దీంతో రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు విడుదల చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపులు మూసివేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామన్నారు. రెండో తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, మూడో తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. చివరకు సెప్టెంబర్ నాల్గొవ తేదీన రాష్ట్రంలోని రేషన్ డీలర్లతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు, కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగరి నాగరాజు, మల్లికార్జున్ గౌడ్, వైకుంఠం, అజిజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన పంచాయితీ కార్యదర్శి

మొదటిపేజీ తరువాయి..

పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లాలో అలాంటి ఓ లంచగొండి అధికారిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లా ఏసీబీ దాడుల్లో లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు పంచాయతీ కార్యదర్శి. వీణవంక మండలం చల్లూర్ గ్రామం లో ఇంటి నెంబర్ అలాట్ చేయడానికి ఇరువై వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు పంచాయతీ కార్యదర్శి నాగరాజు. దీంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు బాధితుడు.

## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

మొదటిపేజీ తరువాయి..

న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై అసభ్యుల్లో ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ– జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీ–తో కొలీజియం ఆగస్ట్ 25న జస్టిస్ అరాధేతో పాటు– జస్టిస్ పంచోలిని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టుకు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్ట్ 27న ప్రకటించారు. జస్టిస్ పంచోలీ 1968, మే 28న అహ్మదాబాద్‌లో జన్మించారు. 2016 జూన్‌లో గుజరాత్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 జులైలో ఆయన పాట్నా హైకోర్టుకు బదిలీ కాగా 2025 జులై 21న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అరాధే 1964లో జన్మించారు. 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.



2016లో జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో మే నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల పాటు– దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ అరాధే కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 అక్టోబర్ వరకు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జులైలో తెలంగాణ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు అనంతరం 2025 జనవరి 21న బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలి 19వ స్థానంలో ఉన్నారు.

## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

అంతరిక్ష సంస్థలు కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. రెండు ఆసియా దేశాల మధ్య పెరుగుతోన్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యానికి ఈ ప్రకటన నిదర్శనంగా కనిపిస్తోంది. ఆర్థిక సహకారం, ఆరోగ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాల ప్రధానులు ఈ పర్యటనలో భాగంగా ప్రధానంగా దృష్టిసారించారు. చంద్రయాన్-5 మిషన్ చంద్రుడి ఉపరితలం, పర్యావరణంపై శాస్త్రీయ అవగాహనను పెంచుతుందని భావిస్తున్నారు. జపాన్ తో కలిసి పనిచేయడం ద్వారా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకునే వీలు కలగనుంది. ఇదిలాఉంటే.. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్‌కు కొన్నినెలల క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. 2023లో ప్రయోగించిన చంద్రయాన్-3లో భాగంగా 25 కిలోల ప్రజ్ఞాన్ రోవర్‌ను జాబిల్లిపై దించామని ఆ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్-5లో మాత్రం 250 కిలోల రోవర్‌ను చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ చేస్తామన్నారు. జపాన్‌తో కలిసి ఈ ప్రాజెక్టును చేపడతామని వెల్లడించారు. ఇప్పుడు దీనిపై మోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇక, జాబిల్లి నుంచి నమూనాలను భూమికి రప్పించేందుకు ఉద్దేశించిన చంద్రయాన్-4 మిషన్‌ను 2027లో ప్రయోగించనున్నారు.

## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

మొదటిపేజీ తరువాయి..

లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.
లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటిషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎస్టీ జాబితా నుంచి వారిని తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్ అల్లంకి రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాళీలు గిరిజనులు కారని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వచ్చి, అప్పటి నుంచి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషనర్లు తమ పిటిషన్ లో పేర్కొన్నారు. వాస్తవానికి మొదట బంజారా, లంబాడా, సుగాళీలు బిసి జాబితాలో ఉన్నారని కోర్టులో వేసిన పిటిషన్ లో తెలిపారు. పిటిషన్ విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ జే కే మహేశ్వరి, జస్టిస్ బిష్ణోయ్ ధర్మాసనం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీ–సులు జారీ చేసింది. పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసింది.

## దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..

రూ.374.71 కోట్లు– అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు– తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా



రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు– ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ



**మొదటిపేజీ తరువాయి..**

కానున్నాయి. అత్యంత కీలకమైన అంశం కావడంతో.. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చ జరుగనున్నది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో నిర్ణయాలు తీసుకున్న తీరు.. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడంపై 16 నెలలపాటు- విచారణ జరిపిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్, జూలై 31న ప్రభుత్వానికి నివేదికను అందజేసింది.

కాళేశ్వరం నివేదికపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చ జరిగింది. అధికారులతో పాటు- బిఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు బాధ్యులు అని పిసి ఘోష్ తేల్చడంతో అసెంబ్లీలో చర్చించి అందరి నిర్ణయాలు తీసుకున్న తర్వాత ముందుకెళ్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. తమకు పూర్తి నివేదిక అందిన తర్వాత అసెంబ్లీలో ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామంటూ ఇప్పటికే హరీశ్‌రావు వెల్లడించారు.

కాళేశ్వరం కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందినప్పటి నుంచే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఆ నివేదికపై అసెంబ్లీలో చర్చ జరుగనున్న నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య వాడివేడిగా మాటల యుద్ధం జరిగే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్రంగానే కాంగ్రెస్ ప్రధానంగా ఆరోపణలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కెసిఆర్ అసెంబ్లీకి వస్తారా..? లేక ఎప్పటిలానే శాసనసభ సమావేశాలకు దూరంగానే ఉంటారా...? అనేది చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అసెంబ్లీకి వస్తే ఏం మాట్లాడతారని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కాగా, అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో చర్చించినట్లు- సమాచారం.

# జీఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

**మొదటిపేజీ తరువాయి..**

పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు



డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి. సమావేశం అనంతరం ఎనిమిది రాష్ట్రాల ఆర్థికమంత్రులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కాపాడాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు నష్టం కలిగితే.. ప్రజలు, అభివృద్ధి పనులు ప్రభావితమవుతాయని, రాష్ట్ర స్వయంప్రతిపత్తికూడా దెబ్బతింటుందని అన్నారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత జిఎస్‌టి ఆదాయంలో 15-20శాతం నష్టపోతున్నట్లు- అంచనా వేశామని కర్నాటక ఆర్థికమంత్రి కృష్ణబైరె గౌడ తెలిపారు. 20శాతం ఆదాయనష్టం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా అస్థిరపరుస్తుందని అన్నారు. ఆదాయం స్థిరీకరించే వరకు రాష్ట్రాలకు ఐదేళ్ల పరిహారం చెల్లించాలని సూచించారు. జిఎస్‌టి అమల్లోకి వచ్చినపుడు ఆదాయ తటస్థ రేటు 14.4శాతం ఉ ందని, తర్వాత పన్ను రేటు నిర్మాణ సవరణ తర్వాత నికర పన్ను రేటు 11శాతానికి తగ్గింది. జిఎస్‌టి రేట్లను తగ్గించడం, స్లాబ్‌లను సవరించడం అనే కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనతో నికర పన్ను రేటు- 10శాతానికి పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేటు నిర్మాణ సవరణకు తాము అంగీకరి స్తున్నామని, అయితే రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని హిమాచల్ ప్రదేశ్ సాంకేతిక విద్యమంత్రి రాజేష్ ధర్మాని పేర్కొన్నారు. రేటు- నిర్మాణ సవరణ ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా, లాభాలను గుర్తించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పంజాబ్ ఆర్థికమంత్రి హర్పాల్ సింగ్ చీమ డిమాండ్ చేశారు. రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉ న్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఢిల్లీలో జరిగిన జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

## సిఎంను కలిసిన సందీప్ రెడ్డి వంగా

హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూ.10 లక్షల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందించారు. ఈ సందర్భంగా తన సొంత బ్యానర్ భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా, సందీప్ రెడ్డి వంగా పదిలక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కుని అందించారు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరుపు లేని భారీ వర్షాల కారణంగా ఎంతోమంది నష్టపోయారు. అందువల్ల దర్శకుడు సందీప్ రెడ్డి ఈ సహాయం అందించినట్లు- సమాచారం.తెలుగులో అర్జున్ రెడ్డి సినిమాతో -టెం- ఓడ్ సెట్ చేశాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. టాలీవుడ్ లో హిట్ పడగానే బాలీవుడ్ కి మకాం మార్చి అక్కడ కూడా కబీర్ సింగ్, యానిమాల్ సినిమాలతో హిందీ ప్రేక్షకులను ఫిదా చేశాడు.

## మానేరులో చిక్కుకున్న వ్యక్తి

రాజన్నసిరిసిల్ల,ఆగస్ట్29(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక తల్లి ఆందోళన గుర్తించిన రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. వరదల్లో చిక్కుకున్న తన కుమారుడు జంగం స్వామి కోసం తల్లి లక్ష్మి 30 గంటల పాటు ఎదురుచూసింది. పనుల నిమిత్తం బయటకు వెళ్లిన స్వామి భారీ వర్షాల కారణంగా సుడిగుండం వరద నీటిలో చిక్కుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆ తల్లిగుండె.. ఒక్కసారిగా బద్దలైంది. తన కొడుకు తిరిగి వస్తాడో.. రాడో.. అన్న భయంతో ఆవేదన చెందింది. అధికారుల కాళ్ల మీద పడుతూ.. తన కొడుకుని రక్షించాలని వేడుకుంది. అయితే.. స్వామితో పాటు మరో నలుగురు వ్యక్తులు మానేరులో చిక్కుకుపోయారు. దీంతో వారిని రక్షించడానికి రెస్క్యూ బృందం ఎంత ప్రయత్నం చేసిన ప్రతికూల వాతావరణం కారణంగా ప్రయత్నాలు విఫలమయ్యాయి. చూస్తుండగానే.. 30 గంటలు గడిచిపోయాయి. వారు మానేరుపైనే ఉ న్నారు. వారు తిరిగి వస్తారా.. అనే సందేహం అందరిలో మొదలయ్యింది. దీంతో ఇదంతా చూస్తున్న తల్లి ఆవేదన కోపం రూపంలో బయటకు వచ్చింది. నాయకులు తన కొడుకును రక్షించలేకపోతే వారు నాయకులుగా ఉండి ఎందుకని మండిపడ్డింది. తన కుమారుడిని రక్షించడానికి మళ్లీ ప్రయత్నించాలని ఆమె అధికారులను కోరింది. దీంతో రెస్క్యూ బృందం కొన్ని గంటలు శ్రమించి.. స్వామితో పాటు- మానేరులో చిక్కుకపోయిన వారిని రక్షించింది. దీంతో ఆ తల్లి 30 గంటల నిరీక్షణకు తెరపడింది. కొడుకు తిరిగి రావడంతో.. తల్లి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇద్దరు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు.

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శు క్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎ÷-లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు. ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు. అలాగే అప్పర్ ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాల్లో అవసరాన్ని బట్టి ఆంక్షలు అమలు చేస్తామన్నారు. లిబర్టీ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు కీలక సూచన చేశారు. అలాగే కవాడిగూడ, బేగంపేట్, మినిస్టర్ రోడ్, తెలుగు తల్లి÷-లపై ఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు. వినాయక చవితి సందర్భంగా పండగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ మేరకు హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రతి గల్లీలో భారీగా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు- చేశారు. ఈ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది.

## మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: వివేక్

హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉ ందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ లో కార్యకర్తల భేటీలో పాల్గొన్న ఆయన.. మైనార్టీల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారు. అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఒక్క సారి హామీ ఇచ్చామంటే తప్పకుండా నెరవేరుస్తామన్నారు.

రహమత్ నగర్ లో రూ. 20 కోట్ల పనులు మంజూరు చేశామన్నారు. తొందలోనే ఆ పనులు మొదలుపెడతామని చెప్పారు. రహమత్ నగర్ లో ఉన్న శ్మశాన వాటిక సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు మంత్రి వివేక్. ఈ విషయం గురుంచి కలెక్టర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ తో మాట్లాడి స్థలం కోసం సర్వే చేయమని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. తొందరలోనే మీకు మంచి కబారస్థాన్ నిర్మాణం చేస్తామన్నారు. మంచి స్థలం రోడ్డు సమస్య లేకుండా కబారస్థాన్ నిర్మిస్తామన్నారు. మైనార్టీల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందన్నారు.


## బిఆర్ఎస్ వినతిపై ఆది శ్రీనివాస్ ఎద్దేవా

హైదరాబాద్,ఆగస్ట్29(సాక్ష్యం): అసెంబ్లీలో కాళేశ్వరంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి కోరడాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. గతంలో అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ శాసనసభా పక్షం అడిగితే పట్టించుకోలేదని ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పీసీ ఘోష్ కమిషన్‌పై అసెంబ్లీలో చర్చ జరిగితే వారి బండారం బయటపడుతుందని ఆ పార్టీ నేతలు భయపడు తున్నారని అన్నారు. కాళేశ్వరానికి కర్త, కర్మ, క్రియ తానేనని కేసీఆర్ చెప్పుకొన్నారు. అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి గొప్పలకు పోయారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ హయాంలో కట్టారు.. వారి హయాంలోనే కూలిపోయింది. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రజల ముందు ఉ ంచడానికి అసెంబ్లీలో చర్చకు పెడుతున్నాం. ఆ నివేదికను ఆపాలని భారత రాష్ట్ర సమితి హైకోర్టుకు వెళ్లి భంగపడింది. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడంతో తెలంగాణ ప్రతిష్ఠ గంగలో కలిసిపోయింది. మామ, అల్లుడు నీటిపారుదలశాఖ మంత్రిగా ఉండి ఏం సాధించారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే ప్రజలు పట్టించుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన ఇంజినీర్ల వద్ద ఏసీబీ రూ.వందల కోట్లు- పట్టు-కుంది.

## జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్

### పోలీసుల చొరవతో మెల్లగా కదిలిన వాహనాలు
### కిలోమీటర్ల మేర నిలిచి పోయిన వేలాది వాహనాలు

కామారెడ్డి,ఆగస్ట్29(సాక్ష్యం): భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని 44వ నంబరు జాతీయ రహదారి పై భారీగా ట్రాఫిక్ జామ్ శుక్రవారం కూడా కొనసాగింది. పోలీసులు రంగంలోకి దిగి వాహనాలు మెల్లగా కదిలేలా చర్యలు



చేపట్టారు. రోడ్డు కోతకు గురికావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలు నెమ్మదిగా కదిలాయి. సుమారు గంటకు పైగా ఈ పరిస్థితి నెలకొంది. సదాశివనగర్ మండలం నుంచి భిక్కనూర్ టోల్‌గేట్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు టెక్రియాల్, సారంపల్లి వద్ద బ్రిడ్జి కోతకు గురైంది. మరోచోట రోడ్డు కొట్టుకుపోయింది. ఈ నేపథ్యంలోనే బుధవారం నుంచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గురువారం రాత్రి కూడా వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోవడంతో పరిస్థితిని ఎస్పీ రాజేశ్ చంద్ర పర్యవేక్షించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. త్వరగా రహదారులకు మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలావుంటే కామారెడ్డి జిల్లాను భారీ వర్షం కకావికలం చేసింది. దీనినుంచ ఇప్పట్లో తేరుకునేలా లేదు. కామారెడ్డి పట్టణంతోపాటు రాజంపేట, భిక్కనూరు, దోమకొండ మండలాల్లో జనజీవనం స్తంభించింది. రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో 24 గంటల్లో అత్యధికంగా 44 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మరికొన్ని మండలాల్లో 20 సెం.మీ. మేర వర్షం కురిసింది. కామారెడ్డి పట్టణంలోని పెద్దచెరువు అలుగు ఉధృతంగా ప్రవహించడంతో హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలోని పైవంతెన మీది నుంచి నీరు ప్రవహించింది. సిరిసిల్ల మార్గంతోపాటు- నిజాంసాగర్ మార్గంలోనూ రోడ్లు ధ్వంసమవడంతో పట్టణానికి మూడు వైపులా రాకపోకలకు ఆటంకం కలిగింది. పెద్దచెరువు అలుగుతో కిందనున్న జీఆర్ కాలనీలో ఇళ్లలోకి నీళ్లు చేరాయి. పదుల సంఖ్యలో కార్లు, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. భిక్కనూరు-తలమడ్ల స్టేషన్ల మధ్యలో రామేశ్వరపల్లి గ్రామశివారులో వరద ఉధృతికి రైల్వేకట్ట తెగింది. రైల్వేట్రాక్ కింద కంకర, మట్టి కొట్టుకుపోయాయి. దీంతో నిజామాబాద్-హైదరాబాద్ మార్గంలో రైళ్లు నిలిచాయి. జాతీయ రహదారి 44పై భిక్కనూరు టోల్‌గేట్ వద్ద ఎడ్లకట్ట వాగు ప్రవాహం చేరడంతో పాక్షికంగా రోడ్డు దెబ్బతింది. భిక్కనూరు వద్ద రహదారిపై 20 కి.మీ.కు పైగా వాహనాలు గంటల తరబడి నిలిచాయి. అధికారులు వారికి ఆహారంతోపాటు- తాగునీరు సమకూర్చారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి వద్ద నిజామాబాద్ వెళ్లే మార్గంలో గురువారం జాతీయ రహదారి కుంగిపోయింది. టేక్రియాల్ వద్ద పెద్దచెరువు ప్రవాహంతో ఒకవైపు మొత్తం జాతీయ రహదారి కుంగింది. జిల్లావ్యాప్తంగా 130 రోడ్లు ధ్వంసమయ్యాయి. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హొన్నాజీపేట, వాడి గ్రామాల్లో చెరువు కట్టలు తెగడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం గ్రామ ప్రజలను వరద నీరు చుట్టు-ముట్టింది. రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి ఒడ్డున ఉన్న ఆశ్రమంలోకి నీరు చేరడంతో సాధువుల్ని, పశువుల్ని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు.

**CHANGE OF NAME**

I VISHAL MUTALIKDESAI Son of Ramesh residing at Basara IDBI Bank Quarters, C-42, C Block, ISB Road, Indiranagar, Gachibowli, Hyderabad-500032 Telangana. Have changed my name to VISHAL RAMESH MUTALIKDESAI

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను, **పార్థ్ నీలేష్ పటేల్ తండ్రి నీలేష్ వినూభాయ్ పటేల్**, నివాసం ప్లాట్ # 20, జనక్‌పురి కాలనీ, ప్రత్యూష పాఠశాల పక్కన, కార్ఖా నా, తిరుమలగిరి, హైదరాబాద్ - 500009, హైదరాబాద్‌లో జారీ చేయబడిన నా పాస్‌పోర్ట్ నంబర్ # Z2801278 ను పోగొట్టుకు న్నానని ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను. చెప్పబడిన పాస్‌పోర్ట్ పోగొట్టుకోవడం జరిగింది మరియు కనిపించడం లేదు. కాబట్టి ఇకపై దానిని రద్దు చేసినట్లుగా పరిగణిస్తారు. దొరికితే, దయచేసి దిగువ పేర్కొన్నవారికి తిరిగి ఇవ్వండి లేదా సమీప పోలీస్ స్టేషన్/పాస్‌పోర్ట్ అథారిటీకి తెలియజేయండి.

పార్థ్ ఎన్ పటేల్, ప్లాట్ # 20, జనక్‌పురి కాలనీ, ప్రత్యూష పాఠశాల పక్కన, కార్ఖా నా, తిరుమలగిరి, హైదరాబాద్ - 500 009. **సెల్: 9391036455.**

**HDFC BANK** We understand your world

**HDFC బ్యాంక్ లిమిటెడ్**

**డిమాండ్ నోటీస్**

బ్రాంచ్ చిరునామా: హెచ్‌డిఎఫ్‌సి హౌజ్, ట్రైడెంట్ కాంప్లెక్స్, రేస్ కోర్స్ వడోదరా 390007
టెలి: 080-41183000, CIN L70100MH1977PLC019916 వెబ్‌సైట్: www.hdfcbank.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) ప్రకారం

కింద సంతకందారు **HDFC** బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్షన్ 13 (12) కింద అందించబడిన అధికారాల అమలులో, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (2) కింద సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత డిమాండు నోటీసు/లలో పేర్కొన్న మొత్తాలను చెల్లించవలసిందిగా, దిగువ జాబితా చేయబడిన రుణగ్రహీత(లు)/ లీగల్ వారసుడు(లు)/ లీగల్ రిప్రజెంటేటివ్(ల)లను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేసింది. దిగువ సంతకందారు, ఈ నోటీసులను పేర్కొన్న రుణగ్రహీత (లు) / లీగల్ వారసుడు (లు) / చట్టపరమైన ప్రతినిధి (ల) యొక్క చివరిగా తెలిసిన సంబంధిత చిరునామాల ప్రాంగణంలో అతికించారు. పేర్కొన్న నోటీసుల కాపీలు దిగువ సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉన్నాయి మరియు పేర్కొన్న రుణగ్రహీత (లు) / చట్టపరమైన వారసుడు (లు) / చట్టపరమైన ప్రతినిధి (లు), వారు కోరుకుంటే, ఏదైనా పని దినాన దిగువ సంతకందారు నుండి సంబంధిత కాపీని సాధారణ కార్యాలయ పనివేళల్లో సేకరించవచ్చు.

పైన పేర్కొన్న వాటికి సంబంధించి, ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు HDFCకి చెల్లించాలని పేర్కొన్న రుణగ్రహీత(లు)/ లీగల్ వారసుడు(లు)/ లీగల్ రిప్రజెంటేటివ్(లు)కి మరోసారి నోటీసు ఇవ్వబడింది. దిగువన వారి పేర్లలో సూచించబడిన మొత్తాలు, తదుపరి వడ్డీ కాలమ్ (సి)లో దిగువ పేర్కొన్న సంబంధిత తేదీల నుండి చెల్లింపు మరియు / లేదా రియలైజ్ అయ్యే తేదీ వరకు పేర్కొన్న డిమాండ్ నోటీసులలో వివరించినట్లుగా, రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు/వ్రాతలను చదవండి, ఏదైనా ఉంటే, పేర్కొన్న రుణగ్రహీత(లు). లోన్ తిరిగి చెల్లించాల్సిన సెక్యూరిటీగా, ఈ క్రింది సురక్షిత ఆస్తి(లు) వరుసగా పేర్కొన్న రుణగ్రహీత(లు) ద్వారా HDFCకి తనఖా పెట్టబడ్డాయి.

సెక్యూర్డ్ అసెట్/లను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత(లు)/ లీగల్ వారసుడు(లు)/ లీగల్ రిప్రజెంటేటివ్(లు) దృష్టిని ఆహ్వానించారు.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధి(లు) | మొత్తం చెల్లించాల్సిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు) / స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) |
| 1 | శ్రీ బి పి రమేష్ కుమార్ (రుణగ్రహీత) (199900) - 293557432 | రూ. 28,47,166/- * 30-జూన్-25 నాటికి | 18-ఆగస్టు-25 | 307, సాయి దుర్గ అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెం. 80, 81, 82, 86, 87, 88, H N 5-70/88, 5-70/80, S Nos. 44 & 45, జొన్నబండ, సూర్యనగర్, అల్వాల్, అల్వాల్ మునిసిపాలిటీ, ఆర్‌ఆర్ జిల్లా, హైదరాబాద్, హైదరాబాద్-ఏపీ - 500010 |

*చెల్లింపు మరియు / లేదా రియలైజేషన్ తేదీ వరకు వర్తించే తదుపరి వడ్డీ ఖర్చు, ఖర్చులు మరియు ఛార్జీలతో

పేర్కొన్న రుణగ్రహీత (లు) / లీగల్ వారసుడు (లు) / లీగల్ రిప్రజెంటేటివ్ (లు) పైన పేర్కొన్న విధంగా **HDFC బ్యాంక్ లిమిటెడ్‌**కి చెల్లింపు చేయడంలో విఫలమైతే, **HDFC బ్యాంక్ లిమిటెడ్** సెక్షన్ 13 (4) ప్రకారం పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి / స్థిరాస్తికి సంబంధించి వ్యయాలు మరియు పర్యవసానాలకు చెప్పబడిన చట్టం మరియు వర్తించే నియమాలు పూర్తిగా పేర్కొన్న రుణగ్రహీత (లు) / చట్టపరమైన వారసుడు (లు) / చట్టపరమైన ప్రతినిధి(ల) బాధ్యత వహించాల్సి ఉంటుంది.

**HDFC** ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పేర్కొన్న రుణగ్రహీత (లు) / లీగల్ వారసుడు (లు) / లీగల్ రిప్రజెంటేటివ్ (లు) పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి / స్థిరాస్తిని విక్రయించడం, లీజు ద్వారా లేదా బదిలీ చేయడానికి పేర్కొన్న చట్టం ప్రకారం నిషేధించబడ్డారు. చట్టం లేదా దాని కింద రూపొందించబడిన నిబంధనలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం కింద అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యత వహిస్తాడు.

**తేది: 29.08.2025**
**ప్రదేశం: హైదరాబాద్**

**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ కొరకు**
**సం/-**
**అధీకృత అధికారి**

**రిజిస్టర్డ్ కార్యాలయం: HDFC బ్యాంక్ లిమిటెడ్, HDFC బ్యాంక్ హౌజ్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబాయి-400020**

**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: 1-9-388, 2వ అంతస్తు, సూర్య ఆర్కేడ్, కుషాయిగూడ మెయిన్ రోడ్, ECIL, హైదరాబాద్, తెలంగాణ- 500062., బ్రాంచ్ ఆఫీస్: 3వ అంతస్తు, 3-903/10, నాగార్జున నగర్ కాలనీ, యెల్లా రెడ్డి గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ -500073., బ్రాంచ్ ఆఫీస్: 54-20-1B, యూనిట్ నెం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నెం. 2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520007., బ్రాంచ్ ఆఫీస్: D. నెం. 1-1-130, 1వ అంతస్తు, వినాయక్ నగర్, నిజామాబాద్, తెలంగాణ- 503003., బ్రాంచ్ ఆఫీస్: షాప్. నెం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ పక్కన, పార్క్ రోడ్, కర్నూలు- 518001 బ్రాంచ్ ఆఫీస్: షాప్ నం. 8 & 9, మొదటి అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లి. పక్కన, పార్క్ రోడ్, కర్నూల్-518001

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.

దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | ఎస్‌కె రజక్ పాషా (రుణగ్రహీత) హబీబా వేగం (సహ-రుణగ్రహీత) Lan No. LHKNO00001463858 & LHKNO00001464104 | పీర్లగుట్ట, వనపర్తి, మహబూబ్ నగర్, వనపర్తి తెలంగాణ- 509103 వద్ద సర్వే నం. 1127, ఓల్డ్ వార్డ్ నెం. 17 న్యూ వార్డ్ నెం.7, డి నెం.32-146, రెసిడెన్షియల్ ఇంటి యొక్క యావత్తు. | రూ.10,85, 539.60/- ఆగస్టు 21,2025 | రూ. 23,06,490/- / రూ. 2,30,649/- | సెప్టెంబర్ 26, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 03, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 01, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | పొనుగుమాటి వెంకటేశ్వరరావు (రుణగ్రహీత) పొనుగుమాటి వంశీ రాజ్ కుమార్ (సహ-రుణగ్రహీత) Lan No. LHVJW00001509910 & LHVJW00001509940 | పెనమలూరు గ్రామ పంచాయతీ మరియు మండలం, కంకిపాడు ఎస్ఆర్ఓ కృష్ణ జిల్లా, ఏపీ పెనమలూరు విజయవాడ ఆంధ్రప్రదేశ్- 521137 ఆర్.ఎస్. నెం. 238, ప్రైమరీ హెల్త్ కేర్ వద్ద డోర్ నెం. 10 51 దగ్గర యొక్క యావత్తు. | రూ.3,10, 423.00/- ఆగస్టు 21,2025 | రూ. 21,28,500/- / రూ. 2,12,850/- | సెప్టెంబర్ 26, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 03, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 01, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | మోహన్ రాజ్ వెరుపుల్ల (రుణగ్రహీత) వెరుపుల్ల అనంత లక్ష్మి (సహ-రుణగ్రహీత) Lan No. LHDSK00001327996 | కొండమడుగు గ్రామం బీబీ నగర్ మండలం హైదరాబాద్ హైదరాబాద్ తెలంగాణ- 501301 వద్ద ప్లాట్ నెం. 28 సూర్య నగర్‌లోని ఎస్‌నం. 545 (పార్ట్), 547 (పార్ట్) & 548 (పార్ట్) యొక్క యావత్తు. | రూ.15, 92,593.00/- జులై 25,2025 | రూ. 30,48,111/- / రూ. 3,04,811/- | సెప్టెంబర్ 26, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 03, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 01, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | సావుల్ల వెంకట రమణ (రుణగ్రహీత) రాసుకచుల చందన (సహ-రుణగ్రహీత) Lan No. LHSEC00001640053 | విజయపురి కాలనీ, ఉప్పల్ కలాన్ గ్రా. జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ క్రింద, ఉప్పల్ మండలం, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్ తెలంగాణ 500050 వద్ద వార్డ్ నం. 2 బ్లాక్ నం. 2లోని ఇంటి నం. 2-2-129/11/96/1, ఈస్టర్న్ పార్ట్ పిటిన్ నం. 1020217402 ప్లాట్ నం. 96 యొక్క భాగం - సర్వే నం. 667 మరియు 670 పార్ట్ | రూ.24, 39,323.00/- జులై 25,2025 | రూ. 50,29,965/- / రూ. 5,02,997/- | సెప్టెంబర్ 26, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 03, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 01, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | షేక్ సడక్ (రుణగ్రహీత) షేక్ సుల్తానా (సహ-రుణగ్రహీత) Lan No. LHWNL00001556211& LHWNL00001558199 | నిజామాబాద్ మండలం మరియు నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ తెలంగాణ 503001 లోని అర్సపల్లి శివార్‌లోని ఫరూకియా కాలనీ ఓపెన్ ప్లేస్ బేరింగ్ మున్సిపల్ నం. 9-20-1793/13/c మరియు Asmt/ptin నం. 1046093744, వార్డ్ నం. 9 బ్లాక్ నం. 20 ప్లాట్ నం. 115 మరియు 115/1 సర్వే నం. 231 232 మరియు 233 వద్ద ఉన్న ప్రస్తుత RCC రూఫ్డ్ రెసిడెన్షియల్ హౌస్ యొక్క యావత్తు. | రూ.31, 82,445.10/- జులై 25,2025 | రూ. 34,38,900/- / రూ. 3,43,890/- | సెప్టెంబర్ 26, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 03, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | అక్టోబర్ 01, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | రఫియా బేగం (రుణగ్రహీత) మహమ్మద్ మొయిజుద్దీన్, (సహ-రుణగ్రహీత) మహ్మద్ ముక్రం ఉద్దీన్ (సహ-రుణగ్రహీత) Lan No. LHNDH00001556771 | హకీంషా కాలనీ హకీంపేట హైదరాబాద్ గోల్కొండ హైదరాబాద్ తెలంగాణ వద్ద ఇంటి ఆస్తి Mch నంబర్ 9-4-97/36 ప్లాట్ నెం: 36 యొక్క యావత్తు. | రూ.66, 81,829/- ఆగస్టు 18,2025 | రూ. 94,08,960/- / రూ. 9,40,896/- | సెప్టెంబర్ 08, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 15, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 12, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 7. | నాగ రాజా డూండి బాలన్ పరుచూరి (రుణగ్రహీత) పరుచూరి విజయలక్ష్మి (సహ-రుణగ్రహీత) Lan No. LHNDH00001454660 | బండ్లగూడ జాగీర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ రాజేంద్ర నగర్‌మండలం రంగారెడ్డి జిల్లా తెలంగాణ- 500086 ప్లాట్ నెం. 322 మరియు 323 సర్వే నెం. 96/10 పార్ట్ నెం. 1 మరియు నెం. 2 మునిసిపల్ నెం: 7-2/322/323/201 "గ్రీన్‌హుడ్" పద్మశ్రీ హిల్స్ 3BHK ఫ్లాట్ నెం. 201 (ఉత్తరం ముఖంగా) మూడవ అంతస్తు యొక్క యావత్తు. | రూ.49, 08,528/- ఆగస్టు 18,2025 | రూ. 58,20,984/- / రూ. 5,82,098/- | సెప్టెంబర్ 08, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 15, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 12, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 8. | కె శ్రీనివాసులు (రుణగ్రహీత) కుర్వ సునీత (సహ-రుణగ్రహీత) Lan No. LHGAL00001281718 | పెద్ద అగ్రహారం, వార్డ్ నెం: 13 గద్వాల్, జోగులాంబ గద్వాల్ జిల్లా మహబూబ్‌నగర్ తెలంగాణ- 509125 వద్ద D నెం. 7-4-85, G+2 అంతస్తు నివాస భవనం యొక్క మొత్తం భాగం | రూ.48, 76,865/- ఆగస్టు 18,2025 | రూ. 75,09,906/- / రూ. 7,50,991/- | సెప్టెంబర్ 08, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 15, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 12, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు అక్టోబర్ 01, 2025, సెప్టెంబర్ 12, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో అక్టోబర్ 01, 2025, సెప్టెంబర్ 12, 2025,సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ **(ఇ)** ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో అక్టోబర్ 01, 2025, సెప్టెంబర్ 12, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.

తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి. అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **https://www.icicihfc.com**ని సందర్శించండి.

తేదీ : ఆగస్టు 30, 2025
ప్రదేశం : మహబూబ్‌నగర్, కృష్ణా, హైదరాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలి

### – మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ రూరల్ ఆగష్టు 29(సాక్ష్యం న్యూస్)
జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ఈ పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన



18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుషులు లేదా మహిళలు సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని తమ కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు. అంత్యోదయ అన్నా భీమా యోజన,జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అనర్హులుగా స్పష్టం చేశారు.ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో నీ మెప్మా సెక్షన్ లో సమర్పించాలని,దరఖాస్తుతో పాటుగా మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం,వ్యక్తిగత గుర్తింపు పత్రం,చిరునామా రుజువు,దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని,అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం,చిరునామా రుజువు,వయస్సు,కుటుంబ సభ్యుని ధ్రువపత్రం,ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు,ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలి .నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3,500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారని మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలని కోరారు.

## బాలికల శ్రేయస్సు కోసమే " స్నేహ "

### ఏపీఎం రమాదేవి

ఖానాపురం ఆగష్టు29 ( సాక్ష్యం న్యూస్ ) :
బాలికల శ్రేయస్సు కోసం గ్రామస్థాయిలో బాలికలను సంఘటిత పర్చడమే "స్నేహ" కార్యక్రమ ముఖ్యోద్దేశమని ఏపీఎం రమాదేవి అన్నారు. ఖానాపురం చైతన్య మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు ప్రభావతి అధ్యక్షతన స్నేహ కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఏపీఎం రమాదేవి మాట్లాడుతూ స్నేహ ప్రోగ్రాం ద్వారా గ్రామ స్థాయిలో 15 సంవత్సరాల నుండి



18సంవత్సరాల బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. తద్వార గ్రామస్థాయిలో రాబోయే జీవిత కాలంలో ఆరోగ్య స్థితిగతులు , ఆర్థికంగా బలోపేతం వంటి అంశాలపై బాలికల మంచి భవిష్యత్ ను తీసుకురావచ్చునని తెలిపారు. బాలికల ఆరోగ్యం, విద్య, బాల్యవివాహాల నివారణ వంటి అంశాలపై సూచనలు అందించారు. ఈసందర్భంగా ఎస్ ఐ రఘుపతి మాట్లాడుతూ మేము కూడా గ్రామలలో కన్వర్జెన్సీ మీటింగ్ లో మా సిబ్బంది పాల్గొని తగు సూచనలు తెలియజేయడం జరుగుతుందన్నారు. సంఘంలో ఏమైనా లీగల్ సమస్యలు ఉంటె మా దృష్టికి తీసుకొని వస్తే మేము కూడా సహకరిస్తామని తెలిపారు. అనంతరం ఎంపీడీవో సునీల్ కుమార్ మాట్లాడుతూ బాలికల శ్రేయస్సు కోసం అందరూ కలసి కృషి చేయాలని, విలేజ్ లెవెల్ మీటింగ్ లో పంచాయతి కార్యదర్శులు పాల్గొని తగు సూచనలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివోఏ లు చూడి సునీత, హంసరాణీ,ఏఎన్ఎం సునీత,అంగన్ వాడీ టీచర్లు నాగమణి, సుజాత , లేడి కానిస్టేబుల్ ,మండల సమైక్య సిబ్బంది అకౌంటెంట్ బొమ్మగాని సంధ్యారాణి, ఆపరేటర్ ఏరుకొండ శ్రీను అటెండర్ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కొత్త జీవితానికి నాంది

### మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న

నెక్కొండ ఆగష్టు 29(సాక్ష్యం న్యూస్ ) :
సమాజంలో గురువు స్థానం గొప్పది, పదవి విరమణ కొత్త జీవితానికి నాంది అని మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో ఏంఈఓ వీర రత్నమాల ఉద్యోగ విరమణ



సన్మానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా హాజరైన మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న మాట్లాడుతు వారితో గతం లో పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి జ్ఞానాన్ని అందించే గురువు స్థానం చాలా గొప్పది అని అన్నారు. భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన ఎంఈఓ రత్నమాల ని సన్మానించినా ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డి ,మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి లు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మారం రాము , తాటిపల్లి శివ , ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ప్రణాళిక లేకనే యూరియా కొరత

**రైతుల ఇబ్బందులను తొలగించాలి**

**ప్రబలే విషజ్వరాలను అరికట్టాలి**

**బత్తాయి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**విలేకర్ల సమావేశంలో జూలకంటి**



మిర్యాలగూడ డివిజన్ ఆగష్టు 29 (సాక్ష్యం న్యూస్):
కేంద్ర ప్రభుత్వం వివక్ష వైఖరి చూపడం, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని ఇందులో ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు తప్ప దేశ ప్రజల అభివృద్ధి లేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వాలు లేని రాష్ట్రాలలో రాజకీయ కక్షతో పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ముందుగానే బఫర్ స్టాక్ నిలువ చేసుకోవాల్సినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అలా చేసుకోకపోవడం వల్ల ఇప్పుడు యూరియా కొరత ఏర్పడిందని, దీనివలన రైతులు క్యూ లైన్ లో రోజుల తరబడి నిలబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన యూరియా తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అనేక ఇండ్లు కోల్పోయి నిరాశరాయులైయారన్నారు. విష జ్వరాలు, డెంగు, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకి పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు సరిగా లేక చనిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య బృందాలను పంపించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. జర పీడితులతో ప్రభుత్వ ఆస్పత్రులు కిక్కిరిసి పోతున్నాయని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా మొబైల్ టీం నుండి ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థలు లేకపోవడం కారణంగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దానిని మెరుగు పర్చాలన్నారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతుల పరిస్థితి ఆగమ్యాగోచరంగా మారిందని రోజురోజుకు బత్తాయి పంట సాగు తగ్గిపోతుందని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వం బత్తాయి పంటకు ధర కల్పించకపోవడం, రాయితీలు ప్రోత్సాహకలు ఇవ్వకపోవడంతో బత్తాయి రైతులు నష్ట పోతున్నారని చెప్పారు. బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు జిల్లా కమిటీ సభ్యులు రేమిడాల పరుశురాములు, నాయకులు అప్పారావు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి

### యూరియాను తగినంత విధంగా రైతులకు సరఫరా చేయాలి

### దామరచర్ల తాహసిల్దార్ కు సిపిఐ పక్షాన వినతిపత్రం

మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 29 (సాక్ష్యం న్యూస్):
కేంద్ర ప్రభుత్వం రైతులపై వివక్షత చూపడం సమంజసం కాదని రైతు లేని రాజ్యం అభివృద్ధి చెందిన దాఖలాలు ప్రపంచంలో ఎక్కడ లేదని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం యూరియాను తగినంత విధంగా పంపిణీ చేయాలని సిపిఐ పక్షాన దామరచర్ల తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సురేంద్ర సింగ్ కి వినతి పత్రం అందించారు. అందించిన సిపిఐ నాయకులు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన రైతులకు ఇవ్వవలసిన యూరియా ఇప్పటివరకు సరిపడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రైతులు వరి నాటు వేసి 20 రోజులకే యూరియా చల్ల వలసిన ఉన్నదని కానీ నాటు వేసి 25 రోజుల నుండి 30 రోజులు కావస్తున్నా కూడా యూరియా లేక చల్లలేదని వాపోయారు. యూరియా చల్లక రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొని మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.



గ్రామాలలో సహకార సంఘాల ద్వారా యూరియాని సరిపడా యూరియా రాక రైతులు గంటల తరబడి క్యూలో నిలబడిన అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల చొప్పున ఇచ్చే పద్ధతి ఏందని ఎకరం పైన ఉన్న రైతులకు రెండు బస్తాలు ఏం సరిపోతుందని తెలిపారు.యూరియా ఎంత అవసరమైతే అంతా రైతులకు బేసిరతుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో కాలయాపన చేయడం సమంజసం కాదని అన్నారు.ఈ దేశంలో 80 శాతం వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులను నట్టేట ముంచిన కు బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వాలు రైతుల ప్రయోజనం కోరినట్లు అయితే యుద్ధ ప్రాతిపదిక పైన యూరియాను తెప్పించి రైతులకు అందించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ సహాయ కార్యదర్శి ధనావత్ శాంత సీనియర్ నాయకులు గజ్జల లక్ష్మీ నరసింహ రెడ్డి శారద పోలేపల్లి రాజేష్ వెంకట్ రెడ్డి సోమయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట మండలం హైదర్షాకోట్ లోని లిఖిత ఎంక్లేవ్ లో పూజలు అందుకుంటున్న విఘ్నేశ్వరుడు

హైదరాబాద్(సాక్ష్యం):
హైదరశాకోట్ సమీపంలోని లిఖిత ఎన్క్లేవ్ వద్ద మహిళా భక్తులు శ్రీ వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పండుగ సందర్భంగా మండప నిర్వాహకులు "అఖండ హారతి" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది హైదరశాకోట్ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ వేడుకలో ఏకమత భావంతో అన్ని వర్గాల భక్తులు పాల్గొని, వినాయక స్వామి ఆశీస్సులు పొందుతున్నారు.



## డాక్టర్ రాంప్రసాద్ చేసిన సేవలు మరువలేనివి

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. మరణించిన పలువురు కుటుంబాలకు పరామర్శ

చౌటుప్పల్ ఆగస్టు 29 ( సాక్ష్యం )
చౌటుప్పల్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు శికలంమెట్ల రామ్ ప్రసాద్ ఆకస్మికంగా మరణించడం చాలా బాధ కలిగించిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని ఆయన నివాసానికి శుక్రవారం ఎమ్మెల్యే వెళ్లి డాక్టర్ రామ్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రాంప్రసాద్ ఈ ప్రాంత ప్రజలకు సేవ భావం మెరుగైన వైద్య సేవలు అందించి అందరి అభిమానాన్ని చూరాగొన్నారన్నారు. బత్తుల శ్రావణ్ కుటుంబాన్ని.. చౌటుప్పల్ మండలంలోని ధర్మోజీగూడెం గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి కుమారుడు బత్తుల శ్రవణ్ ఇటీవల అకాల మరణం చెందగా గ్రామంలోని వారి నివాసానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెళ్లి బత్తుల శ్రవణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని ఎల్లం బావి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బడుగు అశోక్ తండ్రి బడుగు జనార్ధన్ మృతి చెందగా గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి బడుగు జనార్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. చౌటుప్పల్ పట్టణానికి చెందిన రాజగోపాల్ రెడ్డి అభిమాని, యువజన కాంగ్రెస్ నాయకులు మాలిగ మల్లేష్ నానమ్మ మాలిగ ముత్తమ్మ మరణించగా పట్టణం లోని వారి నివాసానికి వెళ్లి ముత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. చౌటుప్పల్ పట్టణానికి చెందిన మరో కాంగ్రెస్ నాయకులు చెరుకు లింగస్వామి తండ్రి చెరుకు యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారి నివాసానికి వెళ్లి యాదయ్య ను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలగ రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు మొగుదాల రమేష్, బత్తుల విప్లవ్, సందగళ్ళ సతీష్, బోయ దేవేందర్, సుర్వి నరసింహ, ఎండి హన్ను, బొంగు జంగయ్య, దోనూరు జైపాల్ రెడ్డి, లింగస్వామి తదితరులు ఉన్నారు.







## క్రీడలతో మానసిక ప్రశాంతత

### ఎస్ ఐ సిహెచ్ రఘుపతి

ఖానాపురం ఆగష్టు29(సాక్ష్యం న్యూస్ ) :
క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం చేకూరుతోందని ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ రఘుపతి అన్నారు. జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా ఖానాపురం మండలం





బుధరావుపేట హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు.ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలలో అత్యున్నత ప్రతిభ చూపాలన్నారు. క్రీడ పోటీల వల్ల స్నేహభావం పెంపోందుతుందన్నారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యానంద్ జన్మదినాన్ని స్మరించుకుంటూ భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. అనంతరం రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్ 15 రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ కు ఎంపికైన విద్యార్థి పి. సాయి చరణ్ కు సర్టిఫికెట్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఆరిఫ్ హుస్సేన్ , అధ్యక్షతన వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కె .దేవేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్

- డి.ఎస్.పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 29 (సాక్ష్యం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో నేడు సబ్-కలెక్టర్ నారాయణ అమిత్ , డి.ఎస్.పి రాజశేఖర్ రాజుతో కలిసి మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని గల దామరచర్ల మండలం వాడపల్లి, వేములపల్లి మండలం వేములపల్లి గ్రామం అనుముల మండలం 14 మైల్ గ్రామం మరియు పెద్దవూర మండలం దయ్యాల గండి (నాగార్జునసాగర్) నందు ఏర్పాటు చేసిన అన్ని గణేష్ నిమజ్జన కేంద్రాలను సందర్శించి నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతా ఏర్పాట్లను శ్రీయుత సబ్-కలెక్టర్ సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా, జనసమూహ నిర్వహణ కోసం పోలీసు సిబ్బందిని, అత్యవసర అవసరాల కోసం వైద్య బృందాలను, నిరంతర విద్యుత్ సరఫరాను, తగినంత పారిశుద్ధ్య చర్యలను సక్రమంగా అమలు చేయాలని సబ్-కలెక్టర్ నారాయణ అమిత్ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. గణేష్ నిమజ్జనాలను శాంతియుతంగా మరియు ప్రజలకు అసౌకర్యం లేకుండా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలియజేయడం జరిగింది.సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ సిబ్బంది మరియు వైద్య, విద్యుత్, రోడ్లు మరియు భవనాల శాఖ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## రైతులకు తక్షణమే యూరియా అందించాలి: లోడంగి శ్రవణ్



**చిట్యాల ఆగస్టు 29(సాక్ష్యం) :** యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ అన్నారు. శుక్రవారం నాడు సిపిఐ ఆధ్వర్యంలో చిట్యాల తహసిల్దార్ కార్యాలయం ముందు మండల కార్యదర్శి ఎండి అక్బర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింధి. ఈ ధర్నాలో శ్రవణ్ పాల్గొని మాట్లాడుతూ రైతులు వేసిన వరి పత్తి పంటలకు యూరియా కొడతా మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడిగే సైదులు,జిల్లా సత్యం పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్,మండల నాయకులు బాలరాజు,గుండాల సత్తయ్య,పశువుల దేవేందర్, పెండ్యాల శంకర్,నరసింహ యుగంధర్ రెడ్డి,వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా పాఠశాలలను తనిఖీ చేసిన డిఇఓ బొల్లారం బిక్షపతి





**చిట్యాల ఆగస్టు 29(సాక్ష్యం) :** చిట్యాల మండలము ఉరుమడ్ల ఎలికట్టే జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఉరుమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం,హిందీ సబ్జెక్టులలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ ప్రతి ఉపాధ్యాయుడు తన సబ్జెక్టు నందు విద్యార్థులు ప్రగతిని అలాగే వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయాలని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అన్నారు అనంతరం ఎల్లికట్టే లో మధ్యాహ్న భోజన పరిశీలించి సంతృప్తి చెందారు అనంతరం ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు డైరీ పీరియడ్స్ ప్లాన్స్ ను పరిశీలించారు విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని అన్నారు. మండలంలోని ప్రతి పాఠశాలలో తప్పకుండా సాయంత్రం అదనపు తరగతుల నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉరుమడ్ల ఎలుకట్టే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి,నరసింహ,శ్రీధర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

- గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ధ్యాన్చంద్ జన్మదిన వేడుకలు



**చిట్యాల ఆగస్టు 29(సాక్ష్యం) :** చిట్యాల పట్టణంలో గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో జాతీయ భారత ప్రముఖ హాకీ క్రీడాకారుని ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసుకొని ఘనంగా నివాళు లర్పిం%బీనీరి% ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. అనంతరం పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హాకీ క్రీడలో తను చేసిన సేవలను గుర్తుగా తన జన్మదిన జాతీయ క్రీడా దినోత్సవం గా భారత ప్రభుత్వం 2012 నుండి జరుగుతుందని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ కీర్తిని చాటి చెప్పాడని గుర్తు చేశారు. విద్యతోపాటు విద్యార్థులకు క్రీడలు కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పోలా గోవర్ధన్ వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి స్మార్ట్ టీవీ బహుకరణ



**చిట్యాల ఆగస్టు 29(సాక్ష్యం) :** చిట్యాల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్నటు వంటి మొదటి అంగన్వాడీ కేంద్రానికి కొరివి వెంకన్న దంపతులు స్మార్ట్ టీవీ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నకిరేకంటి సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయుల బిక్షపతి, అంగన్వాడీ టీచర్ అపర్ణ,జ్యోతి, అంగన్వాడీ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణంలో చెత్త వేయడం నివారించాలి



**చిట్యాల ఆగస్టు 29(సాక్ష్యం) :** వెలిమినేడు గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో డంపింగ్ యార్డ్ మాదిరిగా చెత్త డంప్ చేయడం నివారించాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్ లు డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణం స్థలాన్ని మండల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్ లు మాట్లాడుతూ లక్షల రూపాయలు ఖర్చు చేసి యువతి యువకులకు ఉత్సాహం కల్పించడం కోసం క్రీడా ప్రాంగణం స్థలాన్ని కెటాయిస్తే నేడు , డంపింగ్ యార్డ్ మాదిరిగా చెత్త డంప్ చేయడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డుకు స్థలం ఉన్నప్పటికీ చెత్త అక్కడ పోయకుండా ,ఇక్కడ పోయడం వల్ల లక్షల రూపాయలు వృదా ఖర్చు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ నాయకులు అరూరి శంభయ్య, నాతి వెంకట్రామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి,అరూరి నర్సింహా,ఆడపు రమేష్.పాపిరెడ్డి, నర్సిరెడ్డి,కందాటి యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి కవిత దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 29 (సాక్ష్యం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని 6వార్డ్ ఇందిరమ్మ కాలనీలో వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా మూషిక వాహన భక్తమండలి లే అవుట్ 1 డాక్టర్ వాటర్ ప్లాంట్ దగ్గర నూకల వేణుగోపాల్ రెడ్డి కవిత దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 6వార్డ్ ఇంద్రమ్మ కాలనీ భక్త మహాశయులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు మూషిక వాహన భక్తమండలి కమిటి ఛైర్మెన్ ఒంటెద్దు లక్ష్మారెడ్డి అధ్యక్షతన వెయ్యి మందికి మహాఆనాధన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ ప్రజలు మరియు పెద్దలు యువకులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి కృపకు పాత్రులయ్యారు అని అన్నారు ప్రజలందరూ కులమత అనే భావం లేకుండా అందరూ ఇందులో పాల్గొని ఇట్టి కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు ఇట్టికార్యక్రమంలో వంగాల శ్రీనివాస రెడ్డీ కోతి ఉపేందర్ కప్పెర భూపతిరెడ్డి పసుపులేటి సైదులు కప్పెర శ్రీనివాసరెడ్డి మెడ సాని నాగు తింగికర్ సత్యం మధు నాయక్ నగేష్ గోనెనారాయణ పఠాని కృష్ణ సైదులు యాదవ్ కె అరవింద్ ఫలే భాస్కర్ మరియు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

భాషా బోధకులకు సన్మానం



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 29 (సాక్ష్యం న్యూస్) :** వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు ఆచార్య గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా నిర్వహించుకోవడం చాలా గర్వంగా ఉంది అన్నారు.

**అందులో భాగంగా..** ఈరోజు తెలుగు భాష బోధకులను మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయ పతంజలి యోగ గురూజీ పోలిశెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యామిని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగు భాష ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందాలని దానికోసం పోరాటం చేసిన మహానుభావుడు అయినా గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఈరోజు మనము అందరం తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటు న్నామని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా పండితులు మరియు విద్యాలయాల్లో తెలుగు బోధించే ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతలుగా గుడిపాటి కోటయ్య, మధుసూదన్ రెడ్డి, కృష్ణవేణి, శోభారాణి, ఇందిర, స్రవంతి లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కే రాచయ్య, గోవర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, నరేందర్, సూర్యారావు, వరలక్ష్మి, శివశంకర్, సుజాత, సుస్మిత, తులసి, వీరారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మున్నా నాయక్ లోంకతాండ కాంజిపూర్ తాండలకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- వివిధ మండలాల్లో వివిధ గ్రామాలకు రోడ్లు నిర్మాణాలు చేపట్టలి
- పాలకులు మారిన ప్రజల సమస్యలు మారడం లేదు
- వివిధ మండలల్లో వివిధ గ్రామాలు బస్తి బాట సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది...
- వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హారతి కీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది





**నారాయణ ఖేడ్ ఆగష్టు 29 (సాక్ష్యంన్యూస్) :** ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి యన్,రమేష్ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల బస్తి బాట సర్వేలు చేయాలని నిర్ణయించడంతో సర్వేలు చేయడం జరిగింది సర్వేల మాదిరిగా వచ్చిన సమస్యలు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో సువర్ణ థియేటర్ రోడ్డులో నీళ్ళు ఎక్కువ ఆగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అలాగే సేవలాల్ చౌక్ నుండి గాంధీ విగ్రహం వరకు మంగల్ పేట్ నుండి రాజీవ్ చౌక్ వరకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించడంతో నాలుగుసార్లు కంకర వేస్తున్నారు తప్ప పర్మినెంట్ సొల్యూషన్ డాంబర్ లిక్విడ్ వెయ్యకుండా నామమాత్రం కంకర వేయడంతో చిన్నపాటి వర్షం పడి గుంతల మాయమవుతుంది అన్ని దీంతో సమస్య పరిష్కారం కావట్లేదని దీంతో నిధులు దుర్వినియోగం అవుతున్న పరిస్థితిని అన్నారు అలాగే మనూరు మండలం ఎల్గోయి అతి మేలా ఎంజి ఒక్కరెణి వెళ్లే రహదారి మరియు నాగలిగిద్ద మండలం ముక్టపూర్ నుండి నాలుగిద్ద మండలం వరకు అలాగే శిఖర ఖానా, కారం ముంగి, మొరిగి, వంతెన నిర్మించకపోవడం ఇతర తండాలకు సంబంధించి రవాణా రోడ్డు బాగా లేకపోవడంతో గ్రామాల నుండి మండలానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు సిర్గాపూర్ మండల కేంద్రంలో మరియు సంఘం చీమలపాడు గ్రామాల రోడ్లు నల్ల వాగు వంతెన రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో అక్కడ ప్రజ ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు అలాగే కంగ్టి మండలం భీమ్రా విలేజ్ బ్రిద్య నిర్మాణ పనులు వేగవంతం చేయకపోవడంతో మండలానికి వచ్చే వివిధ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు బ్రిడ్జి అయ్యేవరకు మోరం కంకర వెయ్యాలని అధికారులకు సూచించారు దీంతోపాటు నాగల్ గిద్ద మండలం మున్యా నాయక్ తండకు రోడ్డు లేక చదువుకోడానికి గ్రామస్తులు 79 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు అలాగే సిర్గాపూర్ లొంక తండా కు బ్రిడ్జ సౌకర్యం లేక వాగుల వంకలో నుండి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందిపాండవాసులు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే నారాయణఖేడ్ మండలం కాంజిపూర్ తండా కు స్వతంత్రం వచ్చిన నాటి నుండి మట్టి వంతెన వేస్తున్నారు తప్ప బిడ్జి వేయకపోవడంతో భారీ వర్షాలకు వంతెన కొట్టుకపోవడం దీంతో తాండవాసులు మరియు షార్ట్ కట్ కలేర్ పిట్లం వెళ్లే ప్రధాన రహదారి అయినప్పటికీ ఇబ్బంది తప్పడం లేదని అన్నారు నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండల లో కొన్ని గ్రామాలకు అసౌకర్వంతమైన రహదారులు ఉండడంతో ఇతర పనుల కోసం చదువుల కోసం గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు ఎప్పటికప్పుడు అధికారులు సందర్శిస్తూ ప్రభుత్వం తీసుకెళ్లి ఇట్టి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చూడగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాన్సిరాం సిపిఎం నాయకులు విజయ్ వివిధ గ్రామస్తులు అశోక్ వాసు ,రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ హారతి మాట్లాడుతూ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 42 కోట్లు సాంక్షన్ చేసిందని సబ్ కలెక్టర్ గారు చెప్పుకొచ్చారు దీంతో కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని సబ్ కలెక్టర్ గారు విన్నవించడం జరిగింది త్వరలో కాంట్రాక్టర్లను పిలిచి పనులు ప్రారంభిస్తామని ప్రజల ఇబ్బందులు తొలగించే విధంగా వాళ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

## ఆర్టీసీ నర్సంపేట డిపో సీఐగా రాజశేఖర్



**నర్సంపేట ఆగష్టు29(సాక్ష్యం న్యూస్) :** ఆర్టీసీ నర్సంపేట డిపో సహాయ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన కె. రాజశేఖర్ కు శుక్రవారం నర్సంపేట డిపోకు చెందిన బీసీ సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ లో బస్సు భవన్ లో గత కొంత కాలంగా పని చేస్తున్న కె. రాజశేఖర్ ఇటీవల బదిలీపై ఆర్టీసీ నర్సంపేట డిపోకి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్ వరంగల్ -1 డిపోకి బదిలీపై వెళ్లారు. కాగా డిపోకు చెందిన బీసీ ఉద్యోగులు రాజశేఖర్ కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిపోకు చెందిన బీసీ ఉద్యోగులు ఉద్యోగరీత్యా ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని, ప్రోత్సాహం, సహకారం అందించాలని కోరగా సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు, ఏడీసీ మంచిగ మల్లికార్జున్, సముద్రాల రవీందర్, బొడిగె రాజు, ఆకుల వనిత, శ్రీరామోజు రవీంద్రచారీ, బూర ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థలలో ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్ ఆగస్టు 29 (సాక్ష్యం) :** చౌటుప్పల్ పట్టణ పరిధిలో గల గ్రీన్ గ్రోవ్ విద్యా సంస్థల యందు శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రముఖహాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారు చేసిన సేవలను పాఠశాల చైర్మెన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ లక్ష్మి పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**చిట్యాల ఆగస్టు 29(సాక్ష్యం) :** తమ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ ఒకటో తేదీ న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించి, ధర్నా చేయనున్నట్లు ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటీయు) చిట్యాల మండల అధ్యక్ష, కార్యదర్శులు గంగుల జయమ్మ,పోశబోయిన సైదమ్మ లు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఈసం వెంకటేశ్వర్లు కు శుక్రవారం నాడు వారు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఆశా వర్కర్ల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యస్ పుష్పలత,నీరజ,బాగ్యమ్మ, రేణుక,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటాను

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్ ఆగస్టు 29 (సాక్ష్యం) :** ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు తాను అండగా నిలబడ తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భరోసా కల్పించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసి తమ ఇబ్బందులను వివరించి తమను ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు పరిశ్రమల యాజమాన్యాలతో కుమ్మక్కై ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చారన్నారు. ఆనాటి రాజకీయ నాయకులు తప్పులు చేసి తమకు ఏమీ తెలియదు అన్నట్లుగా మీతో కలిసి ధర్నాలు చేయిస్తున్నారు గత ప్రభుత్వం దివిస్ తో కుమ్మకయిందని ఎమ్మెల్యే ఆరోపించారు. మీకు న్యాయం జరగాలనేదే నా కోరిక, మంచి రేటు ఇపించే ప్రయత్నం చేస్తానన్నారు. భూముల సేకరణ ప్రాసెస్ ఎంతవరకు వచ్చిందని ఫోన్లో అధికారులను అడిగి తెలుసుకొని కొన్ని రోజుల వరకు తాత్కాలికంగా ప్రాసెస్ ను ఆపండని అధికారులకు సూచించారు. మరొక సారి అలైన్ మెంట్ గురించి అధికారులుతో చర్చిస్తానని, రేపు అసెంబ్లీలో ముఖ్యమంత్రి తో మాట్లాడి మీ సమస్యను తెలియజేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. ఒక పార్టీకి కాదు, నేను మునుగొడు ప్రజలందరికి ఎమ్మెల్యే నని, నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చాను, రైతుల బాధలు నాకు తెలుసన్నారు. నాపై నమ్మకం ఉంచండి మీకు న్యాయం జరిగే వరకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు వెన్ రెడ్డి రాజు, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వెలగ రాజశేఖర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, ఎండి హన్ను, బత్తుల విప్లవ్ కుమార్, మొగుదాల రమేష్, సందగళ్ళ సతీష్, బోయ దేవేందర్, సుర్వి నరసింహ, షేక్ జానీ, ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు





**చౌటుప్పల్ ఆగష్టు 29 (సాక్ష్యం) :** ప్రతి పనిలో విఘ్నాలను తొలగించి.. విజయం సిద్ధించేలా ఆశీర్వదించే స్వామి విఘ్నేశ్వర స్వామి అని ది ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు దోనూరు రాంరెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి పాత్రికేయులతో కలిసి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా దోనూరు రాంరెడ్డి మాట్లాడుతూ భగవంతుని పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. అదేవిధంగా చౌటు ప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం గ్రామంలో వినాయక స్వామికి స్థానిక ఆకాష్ ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజానికి స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కీలకం..

**ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఎయిడ్స్‌ని నివారిద్దాం..**
**వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టండి..**
**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.**

విజయవాడ,ఆగస్ట్29(సాక్ష్యం): హెచ్ఐవి/ ఎయిడ్స్ పట్ల ప్రజలలో పూర్తి అవగాహన కల్పించి వ్యాధిని నివారించడంతో పాటు వ్యాధిగ్రస్తుల పై ప్రత్యేక దృష్టి పెట్టి సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడం ద్వారా ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంతో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శుక్రవారం వైద్య ఆర్యోగ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఎయిడ్స్ వ్యాధి నివారణ పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశల వారిగా చేపట్టిన విస్తృతకార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రజలలో భయం పోగొట్టి మనోధైర్యం కల్పించడం ద్వారా వ్యాధిగ్రస్తుల కేసుల సంఖ్యను తగ్గించడం జరిగిందన్నారు. హెచ్ఐవి/



ఎయిడ్స్ వ్యాధిని పూర్తిగా నివారించి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నెలకోల్పడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలక మన్నారు. వ్యాధి నివారణకు ప్రజలలో మరింత అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యవంతమైన వారిగా తీర్చిదిద్దిన్నప్పుడు అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామన్నారు. జిల్లాలో విజయవాడ, మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేటలలో హెచ్ఐవి /ఎయిడ్స్ పరీక్షల కేంద్రాలతో పాటు ఐసిటిఆర్ మొబైల్ వాహనం ద్వారా ఎయిడ్స్ నిర్థారణ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తాన్ని, 17 బ్లడ్ బ్యాంకుల ద్వారా అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రి, పాత ప్రభుత్వ ఆసుపత్రులలో ఎఆర్‌టి సెంట్రల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు సేవలందించేందుకు 9 స్వచ్ఛంద సంస్థలు సేవలు అందిస్తున్నాయన్నారు. 2024-2025 సంవత్సరంలో 1,300 హెచ్ఐవి పాజిటివ్ కేసులను గుర్తించడం జరిగిందని, వీరిలో 1,291 మందికి వైద్య సహాయం అందించడంతో పాటు 1,924 మందికి పెన్షన్లు, పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. బావితరాలు హెచ్ఐవి బారిన పడకుండా రక్షించుకోవాలంటే ప్రజలను చైతన్య వంతులను చేయడమే ప్రధాన మార్గమన్నారు. వ్యాధి సోకిన వ్యక్తుల పట్ల వివక్షలేని వాతావరణం కల్పించడంతో పాటు సమాజంలో సమాన హక్కులు ఉంటాయని గుర్తించేలా కృషి చేయాలన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి మరియు వైద్య అవసరాలను కల్పించి వివక్షత లేని వాతావరణాన్ని కల్పించాలన్నారు. "మీకు తెలుసా" కాంపెయిన్ ద్వారా ఎయిడ్స్ వ్యాధికి వ్యాప్తి, నివారణ మార్గాలు, వ్యాధి పరీక్షలు నిర్వహించుకోవడం, వైద్య సేవలు పొందడం, కండోమ్ వాడకం, వ్యాధి నివారణ పై చర్చాగోష్టులు నిర్వహించడం, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా చర్యలు తీసుకోవడం, టోల్ ఫ్రీ నెంబర్ 1097 ద్వారా సహకారం పొందడం, వైరల్‌లోడ్ తగ్గించడం వంటి అంశాలను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక ప్రచార పద్దతుల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకునేలా మరింత కృషి చేయాలన్నారు. వ్యాధి బారిన పడిన వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ పౌష్టికాహారాన్ని, మందులను అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించి, వ్యాధిగ్రస్తులు మందులను క్రమపద్దతిలో నిత్యం తీసుకునేదిలేనిది స్వచ్ఛంద సంస్థలు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ సూచించారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలు, బుక్‌లెట్లను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ విడుదల చేశారు. కార్యక్రమంలో డియంఅండ్ హెచ్‌వో యం. సుహాసిని, అడిషనల్ డిఎంఅండ్ హెచ్‌వో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డా.బి.బాను నాయిక్, జెడ్‌పీ సీఈవో కె. కన్నమనాయుడు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డిఆర్‌డీఎ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## మా నైతికతను చులకన చేయాలనే కుట్ర

రాజమండ్రి,ఆగస్ట్29(సాక్ష్యం): మా నైతికతను ప్రజల్లో పలుచన చేయాలని చూస్తున్నారు.. అది సాధ్యం కాని పని టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమాన కరుణాకర్‌రెడ్డి అన్నారు.. ఏపీ మద్యం కుంభకోణంలో అరె÷-టసైన ఎంపీ మిథన్‌రెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉండగా.. ములాఖత్‌లో మిథున్‌రెడ్డిని భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్. డాక్టర్ గూడూరు శ్రీనివాసరావు కలిశారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన భూమన.. దొంగనోట్ల, దొంగ ఓట్ల రాజ్యం ఒక రాజ్యమే కాదు అన్నారు.. వైసీపీ నేతలను, కార్యకర్తలను ఛంబల్ లోయ దొంగలుగా వెంటాడుతున్నారు.. వైసీపీ నేతలను జైల్లో కుక్కడం ఆనవాయితీగా మరింది. జగన్మోహన్ రెడ్డి దగ్గర పని చేసిన నిజాయితీ అధికారులను, ఆప్తులను కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తుంది. ఇటువంటి అరెస్టులకు మేం భయపడబోం.. మా నైతికతను ప్రజల్లో పలుచన చేయాలని చూస్తున్నారు అంటూ మండిపడ్డారు.. ప్రజలను చైతన్యవంతులు చేస్తూ మళ్లీ మిథున్‌రెడ్డి నాయకత్వంలో పోరాటాలు చేస్తూనే ఉంటాం.. జైల్లో మిథున్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నారని తెలిపారు భూమన.. పచ్చి అబద్ధాలతో ప్రభుత్వం పన్నిన కుట్ర ఇది అని మండిపడ్డారు.. ఇక, ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి మీద నేను ఎటు-వంటి కామెంట్లు- చేయలేదన్నారు భూమన.. మరోవైపు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా ఈ ప్రభుత్వం అరెస్టు చేసిందన్నారు.. వైసీపీ నేతలను టార్గెట్ చేసి అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు.. కాగా, ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన మిథున్‌రెడ్డి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉండగా.. ఈ మధ్యే మరోసారి లిక్కర్ స్కామ్ కేసు నిందితులకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించిన విషయం విదితమే..

## వివేకా హత్యపై మళ్లీ సిబిఐ విచారణ జరగాలి

అమరావతి,ఆగస్ట్29(సాక్ష్యం): వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన కామెంట్స్ చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆమె.. వివేకా హత్య విషయంలో మళ్లీ దర్యాప్తు ఎందుకు చేపట్టవద్దని ప్రశ్నించారు. వై నాట్? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఒకటే పోరాటం అని.. ఇంత వరకు న్యాయం జరుగలేదన్నారు. సునీత పోరాటంలో న్యాయం ఉందన్నారు. జగన్ మోదీకి దత్తపుత్రుడు అంటూ సంచలన కామెంట్స్ చేశారు. మోదీ చేతిలో సీబీఐ కీలు బొమ్మ అని.. జగన్ కోసం మోదీ సీబీఐ గొంతు నొక్కారని అన్నారు. జగన్ కోసం అవినాష్ రెడ్డిని కూడా కాపాడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. నిజంగా సీబీఐ అనుకుంటే ఎప్పుడో దోషులకు శిక్ష పడేదన్నారు. వివేకా హత్య కేసులో అన్ని ఆధారాలు ఉన్నాయని.. గూగుల్ మ్యాప్ లొకేషన్లు కూడా ఉన్నాయని షర్మిల పేర్కొన్నారు. వైఎస్ వివేకా హత్య జరిగినప్పుడు అవినాష్ రెడ్డి సంఘటనా స్థలంలో ఉన్నాడని.. ఇందుకు సంబంధించి సాక్ష్యాధారాలు కూడా ఉన్నాయని షర్మిల తెలిపారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ.. న్యాయం ఎందుకు జరుగడం లేదని ప్రశ్నించారామె. సీబీఐ విచారణ సరిగా లేదంటూ సునీత చేసిన ఆరోపణల్లో నిజముందన్నారు.

# మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ పట్టణం

## విశాఖ బీచ్ రోడ్డులో డబుల్ డెక్కర్లు
## జెండా ఊపి ప్రారంభించిన సిఎం చంద్రబాబు

విశాఖపట్నం,ఆగస్ట్29(సాక్ష్యం): విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని గత పాలకులు చెబితే అవసరం లేదని మీరు తీర్పిచ్చారంటూ ప్రజలనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రహదారులపై గుంతలు పెట్టిన పాలకులు.. వాటిల్లోనే కొట్టుకు పోయారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో డబుల్ డెక్కర్ బస్సులను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన డబుల్ డెక్కర్ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భారత్‌కు టెక్నాలజీ హబ్‌గా విశాఖపట్నం నగరం ఎదుగుతోందన్నారు. విశాఖపట్నం ఆర్ధిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో డేటా సెంటర్, సీ కేబుల్ వేస్తామని.. ఈ కేబుల్ ద్వారా ఈ నగరంతో మిగతా ప్రపంచం అనుసంధానం అవుతుందని తెలిపారు. అలాగే మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖపట్నం ఎంపి-కై-ందని గుర్తు చేశారు. ఈ విశాఖ నగరం.. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై నగరాలతో పోటీ- పడుతోందని వివరించారు. మహిళలకు విశాఖ సురక్షిత చిరునామాగా మారిందని.. ఇది మనమంతా గర్వపడే అంశమని ఆయన పేర్కొన్నారు. ఇక ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో ప్రయాణించే పర్యాటకుల సౌలభ్యం కోసం సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రూ.250కే 24 గంటలపాటు- ఈ టికెట్టు- వర్తించేలా ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. పర్యాటకులంతా పర్యావరణహితంగా వ్యవహరించాలని, మన తీరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు.




ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించేలా ఈ బీచ్‌లు నిర్వహించేందుకు సహకరించాలంటూ పౌరులకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కాగా, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ డబుల్ డెక్కర్ బస్సులు నడవనున్నాయి. ఆర్కే బీచ్ నుంచి తోట్లకొండ వరకు బీచ్ రోడ్డులో ఈ బస్సులు తిరగనున్నాయి. మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ప్రయాణించనున్నాయి. 24 గంటల పాటు- ప్రయాణించేలా టికెట్ ఛార్జీని రూ.500గా నిర్ణయించారు. అయితే పర్యాటకుల సౌలభ్యం కోసం అందులో సగం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు-చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ - హాప్ అఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్ లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటు-లోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటల పాటు ఒకే టికెట్‌తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

# ఆసియా టెక్నాలజీ హబ్‌గా విశాఖ

## విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి
## ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో చంద్రబాబు

విశాఖపట్నం,ఆగస్ట్29(సాక్ష్యం): ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం




చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు-కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే -టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు. విశాఖలో ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐటీకి సరికొత్త గమ్యస్థానం విశాఖ అని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో అనేక అవకాశాలున్నాయని వివరించారు. ఈ రంగంలో ఏపీ 50 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగి ఉందన్నారు. వ్యవసాయం నుంచి 35 శాతం జీఎస్డీపీ వచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమే అని వివరించారు.
హార్టికల్చర్, లైవ్ స్టాక్, ఆక్వాకల్చర్ రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. దేశంలోని పండ్ల ఉత్పత్తుల్లో 25 శాతం ఏపీ నుంచే ఉన్నాయి. రాష్ట్రంలో 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వాకల్చర్ కొనసాగుతోంది. రైస్‌బౌల్ ఆఫ్ ఇండియాగా ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధి గాంచింది. ఆక్వా, కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు ఉన్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో ఉన్నాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలో ఇప్పటికే 85 శాతం రిజర్వాయర్లు నిండాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజీల సామర్థం 17 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు చొప్పున 20 పోర్టులు నిర్మిస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు నిర్మిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ- పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు.

# 21 ఏళ్ల వయసులోనే రాజకీయ ఆలోచనలు

**కమ్యూనిస్ట్ భావజాలం ప్రభావంతో ముందుకు**
**2019 ఎన్నికల్లో ఓటమి వల్ల గుణపాఠం**
**విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమంలో పవన్**

విశాఖపట్టణం,ఆగస్ట్29(సాక్ష్యం): తాను 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టాను అని, అప్పుడే కమ్యూనిజం చదివాను అని ఏపీ డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను అని, ఆ భగవంతుడు కష్టాలు ఎలా ఉంటాయో తనకు చూపించాడన్నారు. ఏ పని ఎందుకు చేస్తానో తన కారణాలు తనకు ఉంటాయని, కొన్ని కఠినమైన నిర్ణయాలు కూడా తాను తీసుకోగలను అని తెలిపారు. సినిమా వలనే తాను ఇంత మందికి చేరువయ్యాను అని పవన్ స్పష్టం చేశారు. విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండో రోజు జనసైనికులు, వీర మహిళలతో పవన్ సమావేశం అయ్యారు.జనసైనికులు, వీర మహిళల సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... 'గత ప్రభుత్వం డబ్బులు పోగేసుకుంటే.. నేను మాటలు పోగేసుకుంటున్నాను. చూడటానికి నేను మీకు దూరంగా ఉన్నా. జనసేన పార్టీలో భావజాలం మన అందరినీ దగ్గర చేసింది. మొదట్లో ఉద్దానం సమస్య నాకు తెలియదు. కొంతమంది నా దృష్టికి తీసుకొచ్చారు. ఉద్దానం లాంటి సమస్య పరిష్కారం కావాలి అంటే సోషియో పొలిటికల్ కమిట్‌మెంట్ కావాలి. నా దృష్టికి ఏదైనా సమస్య వస్తే దాన్ని లాజికల్ ఎండ్ వరకు తీసుకెళ్తా. ఉద్దానం సమస్య పైనా అలాగే పని చేశాం' అని చెప్పారు. సినిమా వలనే నేను ఇంత మందికి చేరువయ్యాను. నేను ఎవరినీ కలవను అని అనుకుంటారు.. అది ఫిజికల్లీ ఇంపాసిబుల్. పార్టీ పెట్టిన కొత్తలో జనం తాకిడి.. ఓ సినిమా ఫంక్షన్ మాదిరి ఉండేది. నా భావాలేంటి, వీళ్లు ఇలా మీద పడిపోతున్నారేంటి అనుకునేవాడిని. జనం మీద పడడం నాకు పెద్ద అడ్డంకిగా మారింది. అన్నా మీకోసం కోసుకున్నాం, రక్తం చిందించాం అంటే అది మీ పర్సనల్. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను. భగవంతుడు నాకు కష్టాలు ఎలా ఉంటాయో చూపించాడు. 2019లో చాలా అవమానకరమైన ఓటమి చెందాను. ఏ పని ఎందుకు చేస్తానో నా కారణాలు నాకు ఉంటాయి. కొన్ని కఠినమైన నిర్ణయాలు కూడా తీసుకోగలను' అని పవన్ కళ్యాణ్ తెలిపారు. నా 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టాను, కమ్యూనిజం చదివాను. 2019లో ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని నాకు తెలుసు.
ఓడిపోయాక మిగతా వారిని ట్రాక్లో పెట్టడానికి చాలా కష్టపడ్డాను. అవమానాలు పడేవాడు, ఆశలు గుండె నిండా నింపుకున్నవాడు ముందుకు వెళ్లలేడు. ఆశయాలు గుండెల్లో నింపుకుంటేనే ముందుకెళ్తారు. 2019 ముందు నాదెండ్ల మనోహర్ మాజీ స్పీకర్, జనసేన పీఏసీ చైర్మన్ మాత్రమే. కానీ ఇప్పుడు మంత్రి అయ్యారు, ఆ స్థాయికి మనం ఎదిగాం. జనసేన ఆడవాళ్లు పేరంటాలకు వచ్చేవారు కాదు, పోరాటాల కోసం ముందుకు వెళ్లేవారు. వీర మహిళలకు కత్తి స్వామి నేర్పించాలని అనిపిస్తుంది. ఒక్కోసారి క్లాసులు పెడదామని కూడా అనిపించింది' అని జనసేనాని పవన్ చెప్పుకొచ్చారు. ఉదయం పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన ముఖ్య కార్యకర్తలతో పవన్ సమావేశమయ్యారు. మధ్యాహ్నం జనసైనికులు, వీరమహిళలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులతో భేటీ- అయ్యారు. పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ, కూటమి సహకారం వంటి అంశాలపై చర్చించి.. వారి వద్ద నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.



## కొత్తగా 129 పోలింగ్ కేంద్రాలు

విజయవాడ,ఆగస్ట్29(సాక్ష్యం): ఎన్నికల నిర్వహణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో కొత్తగా 129 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఎవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 (ఎస్ఐఆర్ 2026) ముందస్తు సన్నాహకంలో భాగంగా నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ నిర్వహించామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 1200 ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాన్ని హేతుబద్ధీకరించి కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేయాలని ఆదేశించారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1792 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 295 పోలింగ్ కేంద్రాలలో 1200 మంది ఓటర్లు మించి ఉన్నారన్నారు. అదనంగా ఉన్న ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేసి కొత్తగా మరో 129 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత ప్రతిపాదనలను రూపొందించామన్నారు. వీటితో ప్రస్తుతం ఏర్పాటు చేసిన 129 పోలింగ్ కేంద్రాలతో కలిపి జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1921 కి చేరిందన్నారు. జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేశామన్నారు. పోలింగ్ కేంద్రం వారీగా బూతు స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పార్టీలకు అందజేసే ఓటర్ల జాబితాలో సెర్చ్ అప్షన్ సౌకర్యం కల్పించాలని, మరణించిన ఓటర్లను (డెత్ డేటా) ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఇందుకు రిజిస్ట్రార్ ఆఫ్ డెత్ రికార్డ్సునుండి డేటాను పొంది అప్‌డేట్ చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఏడుపాటి రామయ్య (టీడీపీ), తరుణ్ కాకాని (బీజేపీ), కె. పరమేశ్వరరావు (ఎఎపి), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), జె. శ్రీనివాస్ (జనసేన), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డిటి ఎ.ఎస్.ఆర్. గోపాలరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## పిన్నెల్లి సోదరులకు హైకోర్టు షాక్

### ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

అమరావతి,ఆగస్ట్29(సాక్ష్యం): పిన్నెల్లి సోదరులకు హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.బెయిల్ విషయంలో ఊరట దక్కలేదు. టీడీపీ నేతల జంట హత్య కేసులో పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను



హైకోర్టు కొట్టేసింది. మాచర్లకు సమీపంలో జరిగిన జంట హత్యల కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వెంకటరామిరెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం.. కొట్టివేసింది. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పరారీలో ఉన్నాడు. తెదేపా నేతల జంట హత్యల కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో వారిద్దరూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం విచారణ చేపట్టిన హైకోర్టు.. వారి పిటిషన్‌ను కొట్టివేసింది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెదేపా నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రత్యక్ష సాక్షి, మృతుల బంధువు తోట ఆంజనేయులు ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేశారు. ఏ1గా జవిశెట్టి శ్రీను ఎలియాస్ బొబ్బిలి, ఏ2గా తోట వెంకట్రామయ్య, ఏ3గా తోట గురవయ్య, ఏ4గా దొంగరి నాగరాజు, ఏ5గా తోట వెంకటేశ్వర్లు, ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను పేర్కొన్నారు. జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల పాత్ర ఉందని, అందుకు ఆధారాలున్నాయని పోలీసుల తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఆగస్టు 21న హైకోర్టులో వాదనలు వినిపించారు. హత్య వెనుక పిటిషనర్ల కుట్ర, ప్రోద్బలం ఉన్నాయి. నిందితులు ఓ రెస్టారెంట్‌లో సమావేశమై హత్యకు కుట్రపన్నారు. హత్యలో పాల్గొన్న వ్యక్తులతో పిన్నెల్లి సోదరులు ఫోన్‌లో మాట్లాడుతుంటారు. ఇందుకు సాంకేతిక, ఫోన్‌కాల్ రికార్డు ఆధారాలున్నాయి. ఆగస్టు 21న జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెణుతురుమల్లి గోపాలకృష్ణారావు ప్రకటించారు. తాజాగా పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# గణేష్ మండపాల వద్ద కుంకుమ పూజలలో పోటెత్తిన మహిళలు





**కోదాడ ఆగస్టు 29 (సాక్ష్యం) :** పట్టణం లోని గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపం వద్ద మహిళలకు శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజా కార్యక్రమాలు విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు పట్టణ ప్రజలు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారు ఆశీస్సులు తీసుకోవాలన్నారు. రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి పాల్గొన్నారు.

# కడవెండి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి 1 కోటి నిధులు



**జనగామ జిల్లా బ్యూరో, ఆగస్టు 29 సాక్ష్యం న్యూస్ :** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని వానకొండయ్య శ్రీ లక్ష్మీనర సింహస్వామి ఆలయ అభి వృద్ధి పనులపై శుక్రవారం రోజున హైదరాబాద్ లోని ఎమ్మెల్యే గారి నివాసంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు. ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 1 కోటి నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులను కళ్యాణ మండపము, అన్నదాన సత్రం, పనులను తక్షణమే ప్రారంభించి, ఆలయాన్ని భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఎండోమెంట్స్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం కడవెండి గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. భక్తులు అధిక సంఖ్యలో దర్శనానికి వచ్చే దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలి. రహదారి సౌకర్యాలు, దీపాలంకరణ, తాగునీటి సౌకర్యం వంటి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్స్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరైనందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు..

# ఎమ్మెల్యే సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఆపద్బాంధవుడు.!

తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా.!!




**శివంపేట, ఆగస్టు 29 సాక్ష్యం న్యూస్ :** శివంపేట మండల కేంద్రంలోని బిజిలి పూర్ గ్రామానికి చెందిన మొండి నర్సింలు కు సీఎం రిఫండ్ 51000 వేల రూపాయల చెక్కును. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో, శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి ప బ్బామహేష్ గుప్తా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, పజిల్, దొడ్ల అశోక్, మాజీ గ్రామ వార్డు సభ్యులు ముయ్యడి సింహం, మరియు పబ్బ మహేష్ గుప్త సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమపూజ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (సాక్ష్యం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో మరిపెడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యం లో గణపతి మండపంలో కుంకు మార్చన పూజ ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరిం చారు. మరిపెడ పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలి

– వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య






**హన్మకొండ (సాక్ష్యం న్యూస్) :** విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) లోజాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యం అధికంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఎంపీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రిడా కారులను ప్రోత్సహిస్తుందన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మంజూరు ఇచ్చారని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు క్రీడా పాఠశాలతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం మంజూరు రాబోతుందని పేర్కొన్నారు. స్పోర్ట్స్ స్కూళ్లలో పిల్లలకు అకడమిక్ విద్య అందడంతోపాటు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగే అవకాశాలు ఉంటా యని ఎంపీ స్పష్టం చేసారు. భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కూడా మంచి ఉద్యోగాలు పొందే ఛాన్స్ కూడా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశా లను సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో ఉద్యోగుల నియమిస్తూ కేంద్రం గ్రీన్ సిగ్నల్

– వరంగల్ ఎంపీ కావ్య కృషికి ఫలితం



**ఉమ్మడివరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :** వరంగల్ సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం కానుంది. దీని కోసం చాలా కాలంగా కృషి చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రయత్నాలు ఫలించాయి. వరంగల్‌లో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు, అందులో సిబ్బంది ఏర్పాటు కోసం ఎంపీ డా.కడియం కావ్య నిరంతరం కేంద్ర మంత్రులను కలసి పట్టుదలతో సాధించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... వరంగల్ సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం కానుందని అన్నారు. వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు, అందులో సిబ్బంది వెంటనే నియమించాలని కేంద్రమంత్రిని కలసి కోరినట్లు ఎంపీ తెలియజేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వెల్ నెస్ సెంటర్‌లో సిబ్బంది నియామకానికి ఉత్తర్వులు జారీ చేసింది . ప్రతి వెల్ నెస్ సెంటర్ లో 13 మంది ఉద్యోగులు ఉంటారని, వీరిలో డాక్టర్లు, నర్సులు, ఫార్మసిస్ట్‌లు, అటెండెంట్లు, ఇతర సిబ్బంది ఉంటారని తెలియజేసారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు చికిత్స కోసం హైదరాబాద్‌కి వెళ్ళాల్సి వచ్చేదని, ఇప్పుడు వరంగల్‌లోనే వైద్య సదుపాయం అందుబాటులోకి రానుందని ఎంపీ స్పష్టం చేసారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇది మరింత ఉపయోగపడుతుందని తెలిపారు. వరంగల్ తో పాటు దేశవ్యాప్తంగా కొత్తగా 22 సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం 286 పోస్టులు గాను మొదటి దశలో 88 పోస్టులకు మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

– ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య విష్ణు




**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 29 (సాక్ష్యం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం 30 వ వార్డు బంగారుగడ్డ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య విష్ణు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు వారికి ఘన స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్ని దానాలలో కెల్లా గొప్ప దానం అన్నదానం అని అన్నారు 30 వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ లింగంపల్లి చిరంజీవి, నక్క అనిల్, బంటు నాగరాజు, కోటం సైదులు, నల్ల సాయి, కట్ట శివ, నక్క లక్ష్మమ్మ, బకయ్య, దోనేటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రినిటీలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్ ఆగస్టు 29 (సాక్ష్యం) :** చౌటుప్పల్ లోని త్రినిటీ పాఠశాలలో భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు, ప్రిన్సిపాల్, డైరెక్టర్ ఉజ్జిని మంజులలు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి మల్లఖంబ్, కబడ్డీ, తైక్వాండో, ఖోఖో, కరాటే, వాలీబాల్,క్రికెట్ క్రీడల్లో పాల్గొన్న త్రినిటి పాఠశాల విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల చైర్మన్ కె. వి. బి కృష్ణారావు మాట్లాడుతూ ధ్యాన్ చంద్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ జాతీయ క్రిడ హాకీ ఒలంపిక్స్ లో భారత జెండాని ఎగరవేశారని విద్యార్థులకు తెలిపారు. క్రీడాకారులు అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని, క్రీడల్లో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్, వెంకటేష్, గోపాల్, నరేష్, చందర్, గోవింద్, అరుణ, స్వరూప, స్వాతి, ఇందు, మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యం యస్ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**కోదాడ ఆగస్టు 29 (సాక్ష్యం) :** కోదాడ లోని యం యస్ జూనియర్ కళాశాల లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యం యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి సీ ఈ వో యస్ యస్ రావు లు మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామ అన్నారు. గిడుగు ఉద్యమ%ళి% వలన కొద్దిమందికో పరిమితమైన చదువు అందరికీ అందుబాటులోకి వచ్చిందన్నారు. మాతృభాషని మర్చిపోతే, మాతృమూర్తిని మర్చినట్లు అన్నారు. యం యస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్,అధ్యాపకులు ఐనుద్దీన్, రహీం, విజయ భాస్కర్, శ్రీనివాసరావు, గోపి, సునీత, మణి, వినీ పాల్గొన్నారు.

# దేశభాషలందు తెలుగు లెస్స

– ఉజ్జిని మంజుల – త్రినిటీలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**చౌటుప్పల్ ఆగస్టు 29 (సాక్ష్యం) :** దేశభాషలందు తెలుగు లెస్స అని త్రినిటీ పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, డైరెక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం త్రినిటీ పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యార్థులకు తేనె కన్నా తీయనైనది తెలుగు భాష అంటూ తెలుగు భాషా ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. తెలుగు భాషకు ప్రాధాన్యతనిస్తూ, సుస్పష్టంగా తెలుగును నేర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉందన్నారు. అనంతరం త్రినిటీ పాఠశాల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు తెలుగు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన చలమల్ల కృష్ణారెడ్డి



**చౌటుప్పల్ ఆగస్టు 29 (సాక్ష్యం) :** చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల శ్రీహరి కుమారుడు శ్రవణ్ కుమార్ ఇటీవల మృతి చెందారు . విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల శ్రీహరిని శుక్రవారం పరామర్శించారు. శ్రవణ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. మనోధైర్యంతో ఉండాలని శ్రీహరికి సర్ది చెప్పారు.

# యథేచ్ఛగా సోలార్ బ్యాటరీల చోరీ



**నర్సంపేట (సాక్ష్యంన్యూస్) :** నర్సంపేట నియోజక వర్గంలో సోలార్ బ్యాటరీల చోరీ యథేచ్ఛగా కొనసాగుతోంది. వారం, పది రోజుల వ్యవధిలో డివిజన్‌లోని పలు మండ లాల్లో సోలార్ బ్యాటరీలను కాజేస్తున్నారు. తాజాగా నర్సంపేట మండలంలోని ఆరు గ్రామాల పంచాయతీ సెక్రటరీలు స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సదరు ఎంపీ ల్యాండ్ నిధుల నుండి డివిజన్ లోని పలు గ్రామాల్లో సోలార్ లైట్లను సింగిల్, డబుల్ బ్యాటరీలతో ఏర్పాటు చేశారు. ఒక్కో సోలార్ లైట్ల మొత్తం ఖర్చు దాదాపు రూ. లక్షా ముప్పై వేల వరకు ఉన్నట్లు సమాచారం. వీటిలో రూ.20వేల విలువ గల బ్యాటరీలు ఉన్నట్లు తెలుస్తోంది.

**వరుస దొంగతనాలు :** నర్సంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సోలార్ లైట్ల బ్యాటరీలు ఈ నెల 9 వ తేదీ నుండి ఒక్కొక్కటిగా మాయం అవుతున్నాయి. ముందుగా ఈ నెల 9వ తేదీన రాజేశ్వరరావుపల్లిలో మొదటగా గుర్తించారు. సిబ్బంది సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లడంతో బ్యాటరీ చోరీల సంగతి బయటపడింది. రాజేశ్వరరావుపల్లిలో 3 బ్యాటరీలు, అనంతరం ఒక రోజు వ్యవధిలో బాంజిపేటలో 2 బ్యాటరీలు అపహరణకు గురైనట్లు గుర్తించారు. వీరు 12వ తేదీన స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. దాసరిపల్లి గ్రామంలో 16వ తేదీన 8 బ్యాటరీలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించారు.చంద్రయ్యపల్లి గ్రామంలో 3 బ్యాటరీలు పోయినట్లు ఇరువురు 17 వ తేదీన పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. వినాయక చవితి ముందు రోజు 26న అకులతండా గ్రామంలో 3 బ్యాటరీలు పోయినట్లు గుర్తించారు. అనంతరం ఇటుకాలపల్లి గ్రామంలో 5 బ్యాటరీలు 27న అపహరణకు గురయ్యాయి. ఈ నెలలోనే మొత్తం 24 వరకు సోలార్ బ్యాటరీలు మాయం అయినట్లు తెలుస్తోంది. వీటి విలువ దాదాపు రూ. 5లక్షల వరకు ఉండొచ్చని సమాచారం. దీనికి తోడు గత ఏడాది కాలంగా నల్లబెల్లి, దుగ్గొండి మండలాల్లోని పలు గ్రామాల్లో సైతం ఇదే తరహాలో బ్యాటరీ దొంగతనాలు చోటుచేసుకున్నప్పటికీ దొంగలు కొన్ని రోజుల్లోనే పట్టుబడ్డారు. నర్సంపేట పట్టణంలో గత నెల రోజులుగా వరుస క్రమంలో జరుగుతున్న బ్యాటరీ దొంగతనాలపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సోలార్ లైట్ల పనులకు సంబంధించి పూర్తి అవగాహన కలిగిన వ్యక్తులే ఈ దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రచారం జరుగుతుండగా.. మరో వైపు ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు ఈ పనులకు పాల్పడుతున్నారని మరో ప్రచారం జరుగుతోంది. నర్సంపేట మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న సోలార్ లైట్ల బ్యాటరీల దొంగతనాలకు సంబంధించి పిర్యాదులు వచ్చాయి. దొంగతనాలకు పాల్పడిన వారిని త్వరలో పట్టుకుంటామని ఎస్ ఐ అరుణ్ తెలిపారు.

# సాదా బైనామాలకు అడ్డంకులు తొలిగినట్లే

– ఐదున్నరేళ్ల రైతుల ఎదురుచూపులకు తెర

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :** సాదా బైనామాలకు అడ్డంకులు తొలిగాయి. ఐదున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల నిరీక్షణకు తెరపడింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిన 112జీవో స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకరావటంతో పాటు ప్రభుత్వం సాదా బైనామాల పరిష్కారంపై విధివిధానాలను హైకోర్టుకు సమర్పించింది. దీంతో హైకోర్టు తన ముందు ఉన్న పిల్‌ను కొట్టివేసింది. ప్రభుత్వం సాదా బైనామాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2020 నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,66,784దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, కొత్తగా ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లోనూ భారీగా సైదాబైనామా దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా హైకోర్టు గ్రీన్‌సిగ్నల్‌తో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాదాబైనామాలకు మోక్షం కలుగుతుందనే ఆనందంలో అన్నదాతలు ఉన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైనది సాదాబైనామాలు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల సమస్య పరిష్కరించేందుకు 2016లో జీవో నెం.153ను తీసుకవచ్చింది. 2014 జూన్ 2వ తేదీకి ముందుగా సాదాబైనామాలతో భూములు కొనుగోలు చేసిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించారు. 12 అక్టోబరు 2020లో కూడా జీవో నెంబరు 112ను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘాన్ని వేసిన సాదాబైనామాల ప్రక్రియ ముందుకు సాగలేదు. సాదాబైనామాల సమస్య పరిష్కారం కాకుండానే 29 అక్టోబరు 2020లో జీవో నెంబరు 112ద్వారా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల చట్టాన్ని తెచ్చింది. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ నిర్మల్‌కు చెందిన షిండే దేవిదాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు జీవో అమలును నిలిపివేస్తూ 2020 నవంబరు 11న మధ్యంతర స్టే ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం సాదాబైనామాలకు చట్టబద్ధత కల్పిస్తుందనే ఆశతో అప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,377 రెవెన్యూ గ్రామాల నుంచి 1,66,784మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో వరంగల్ జిల్లాలో 26,630 పెండింగ్ సాదాబైనామాలు ఉండగా, హనుమకొండ జిల్లాలో 27,057 దరఖాస్తులు, జనగామ జిల్లాలో 10,350 దరఖాస్తులు, మహబూబాబాద్ జిల్లాలో 31,250 దరఖాస్తులు, ములుగు జిల్లాలో 20,150 దరఖాస్తులు, భూపాలపల్లి జిల్లాలో 51,347 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటితో పాటు ఇటీవల నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో కూడా భారీగా సాదాబైనామా దరఖాస్తులు వచ్చాయి.

**భూ భారతితో లైన్ క్లియర్ :** రైతాంగం భూ హక్కుల కోసం కార్యాలయాల చుట్టు తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కావటం లేదు. 2020లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు భూ హక్కులను కల్పించే పట్టాదారు పాసు పుస్తకాల చట్టం- 1971ని రద్దు చేసి కొత్తగా పాసుపుస్తకాల చట్టం-2020 ధరణిని తీసుకవచ్చింది. అయితే కొత్త చట్టం ద్వారా రైతు సమస్యలను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించిన దాఖాలాలు లేవు. దీంతో సాదాబైనామాలతో పాటు అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి ధరణిలో ఏలాంటి మార్గాలను చూపించలేదు. దీంతో పాటు గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను రద్దు చేయటంతో రైతుల కష్టాలు మరింతా పెరిగాయి.రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒక్కటి సాదాబైనామా. గతంలో చాలమంది రైతులు తెల్లకాగితాలపై, రెవెన్యూ స్టాంపు పేపర్లపై భూములు క్రయవిక్రయాలు చేశారు. ఇవీ అధికారికం కాకపోవటంతో వీటికి రిజిస్ట్రేషన్లు జరగలేదు. ఫలితంగా బ్యాంకుల్లో వీరికి రుణాలు కూడా అందటం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సమస్యల పరిష్కారంపై ఫోకస్ చేసింది. ప్రధానంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రెవెన్యూ గ్రామ సదస్సులను ప్రభుత్వం నిర్వహించింది. ఈ సదస్సుల్లో అత్యధికంగా సాదాబైనామాలపైనే దరఖాస్తులు వచ్చాయి. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు మరోసారి భూభారతి సదస్సులో దరఖాస్తులు చేశారు. దీంతో ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించి, సాదాబైనామాలపై మధ్యంతర స్టే ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరింది. దీంతో గత ప్రభుత్వం తీసుకవచ్చిన 112జీవో స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం తీసుకవచ్చిన అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు కోర్టు విచారణ అనంతరం సాదాబైనామాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

**క్షేత్రస్థాయిలో పరిశీలన :** కుప్పలు, తెప్పలుగా సాదా బైనామాల దరఖాస్తులు వస్తుండటంతో ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12ఏళ్ల పాటు భూమి స్వాధీనంలో ఉండి, ప్రభుత్వం నిర్ధేశించినట్టుగా రాతపూర్వకంగా ఒప్పందం ఉంటే సాదా బైనామాలు చెల్లుతాయని ప్రభుత్వం ఇటీవల కోర్టుకు విన్నవించింది. దీంతో పాటు గతంలో సాదా బైనామాల కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 1,66, 784 దరఖాస్తుల్లో ఎన్ని అరతలను కలిగి ఉన్నాయో కూడా అధికారులు గుర్తించనున్నారు. రైతుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అరత కలిగిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు పంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డులో వివరాలను అంటించి అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అన్ని రకాల పరిశీలన తరువాతే అరులను గుర్తించి పట్టాదారు పాస్ పుస్తకాలను అందించేందుకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.



## డైమండ్ లీగ్ రన్నరప్‌గా నీరజ్ చోప్రా

భారత జావెలిన్ స్టార్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా జూరిచ్ డైమండ్ లీగ్‌లో రన్నరప్‌గా నిలిచాడు. స్విట్జర్లాండ్‌లో జరిగిన డైమండ్ లీగ్‌లో జర్మనీ స్టార్ ప్లేయర్ జూలియన్ వెబర్ (91.51) విజేతగా అవతరించాడు. ఫైనల్స్‌లో 85.01 మీటర్ల దూరం జావలిన్‌ను విసిరిన నీరజ్, రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన, కెషోర్న్ వాల్‌కాట్ 84.95 మీటర్లతో మూడోస్థానంతో సరిపెట్టుకున్నాడు.వెబర్ తొలి ప్రయత్నంలో 91.37 మీటర్లు, రెండో ప్రయత్నంలో 91.51 మీటర్లు విసిరి ఆశ్చర్యపరిచాడు. అయితే తొలి ప్రయత్నంలో 84.35 మీటర్లు, రెండో ప్రయత్నంలో 82 మీటర్లు బల్లెం విసిరిన నీరజ్, తర్వాత 3 ప్రయత్నాల్లో ఫౌల్ అయ్యాడు. తన చివరి ప్రయత్నంలో 85.01 మీటర్లు విసిరి రెండో స్థానానికి చేరాడు. చివరి రౌండ్ వరకు రెండో స్థానంలో ఉన్న కెషోర్న్ వాల్‌కాట్ చివరి ప్రయత్నంలో 78.30 మీటర్లే విసరడంతో నీరజ్ రన్నరప్‌గా నిలిచాడు.ప్రస్తుతం వరల్డ్ ర్యాంకింగ్‌లో నంబర్ వన్‌గా ఉన్న నీరజ్ చోప్రా, 2022లో జరిగిన జూరిచ్ డైమండ్ లీగ్ ఫైనల్లో తొలిసారి విజేతగా అవతరించాడు. 2023, 2024లో జరిగిన ఫైనల్లో కూడా రెండో స్థానంలో నిలిచాడు. ఈ సీజన్లో జరిగిన దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ తొలిసారి 90 మీటర్ల మార్క్‌ను అందుకున్నాడు. వరల్డ్ ర్యాంకింగ్‌లో మూడో స్థానంలో ఉన్న జూలియన్ వెబర్‌కు (91.51) ఇదే కెరీర్ బెస్ట్ ప్రదర్శన. అంతకుముందు అతడు అత్యుత్తమ ప్రదర్శన 91.06 మీటర్లుగా ఉంది.అయితే నీరజ్ చోప్రా మీడియాతో మాట్లాడారు. ఇది చెత్త ప్రదర్శనేం కాదని చెప్పాడు. కానీ ప్రపంచ ఛాంపియన్ షిప్‌కు సమయం దగ్గర పడుతుందని కాబట్టి తాను ఇంకా బల్లెం దూరంగా విసరాలని అన్నాడు. చివరి ప్రయత్నంలో 85.01 మీటర్లు విసిరి రెండో స్థానానికి చేరుకున్నానని చెప్పాడు. కానీ జూలియన్ వెబర్ ఈరోజు చాలా దూరం విసిరినందుకు తాను చాలా సంతోషంగా ఉన్నానని పేర్కొన్నాడు.వెబర్ 91.51 మీటర్లు విసరడం నిజంగా మంచి ప్రదర్శన అని కొనియాడాడు. తాను ఇంకా కొంచెం శిక్షణ పొందాలని తెలిపారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల సందర్భంగా (సెప్టెంబర్ 13-21) టోక్యోలో ప్రతిదీ భిన్నంగా ఉంటుందని అన్నాడు. జూలియన్ వెబర్ తనకు మంచి స్నేహితుడు అని చెప్పాడు. అతడు బాగా రాణిస్తున్నప్పుడు, ఒకరినొకరు నెట్టుకున్నప్పుడు తాను ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటానని అన్నాడు.టోక్యోలో నన్ను ఉత్సాహపరిచేందుకు భారతదేశం నుంచి కొంతమంది స్నేహితులు వస్తారని తెలిపాడు. తనకు అక్కడ నివసించే కొంతమంది స్నేహితులు ఉన్నారని, ప్రధాన ఛాంపియన్‌షిప్‌లలో, గోల్డెన్ త్రోల కంటే చాలా ముఖ్యమైనదని చెప్పాడు. కాబట్టి పతకం గెలవడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పుకొచ్చాడు.

## గతం గురించి నేను ఎప్పుడూ చింతించను

### నేను ఎవరినీ నిందించాలనుకోవడం లేదు
### భారత క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ

భారత క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి తరచుగా వార్తల్లో నిలుస్తున్నాడు. షమీ 2014లో హసిన్ జహాన్‌ను వివాహం చేసుకుని, నాలుగు సంవత్సరాలుగా విడివిడిగా జీవిస్తున్నారు. షమీతోపాటు అతని కుటుంబం శారీరకంగా, మానసికంగా హింసించారని హసిన్ జహాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. హసిన్ జహాన్ గృహ హింస, మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు కూడా చేసింది. షమీకి చాలా మంది మహిళలతో అక్రమ సంబంధాలు ఉన్నాయని కూడా ఆమె ఆరోపించింది. మహ్మద్ షమీ కూడా ఈ ఆరోపణలన్నింటినీ ఖండించారు. ఇటీవల షమీ హసిన్ జహాన్‌ను వివాహం చేసుకున్నందుకు చింతిస్తున్నట్లు సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది.హసిన్ జహాన్ సోషల్ మీడియా పోస్టుల ద్వారా నిరంతరం మహమ్మద్ షమీని లక్ష్యంగా చేసుకుంటూ వస్తోంది. ఆమె సోషల్ మీడియా, న్యూస్ ఛానెళ్లలో షమీకి వ్యతిరేకంగా మాట్లాడుతోంది. ఈ నెల ప్రారంభంలో, జహాన్ షమీని 'ఉమెనైజర్' అని కూడా పిలిచింది. అతను తన స్నేహితురాళ్ల పిల్లలకు ప్రాధాన్యత ఇస్తాడని, వారికి ఖరీదైన బహుమతులు ఇస్తాడని, తన కుమార్తె ఐరాను పూర్తిగా విస్మరిస్తాడని ఆరోపించిన సంగతి తెలిసిందే.ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో షమీ తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ,



గతంలో జీవించడం తనకు ఇష్టం లేదని అన్నారు. తన వివాహం గురించి తనకున్న విచారం గురించి అడిగినప్పుడు, షమీ, "అలా వదిలేయండి. గతం గురించి నేను ఎప్పుడూ చింతించను. పోయినది పోయింది. నేను ఎవరినీ నిందించాలనుకోవడం లేదు, నన్ను కూడా నిందించాలనుకుంటున్నాను. నా క్రికెట్ పై దృష్టి పెట్టాలనుకుంటున్నాను. నాకు ఈ వివాదాలు అవసరం లేదు" అని అన్నారు.షమీ ఒక్కడే కాదు, వైవాహిక జీవితం సమస్యలతో నిండిన మరికొందరు క్రికెటర్లు కూడా ఉన్నారు. భారత మాజీ బ్యాట్స్‌మన్ శిఖర్ ధావన్ కూడా తన భార్య ఆయేషా ముఖర్జీ నుంచి విడాకులు తీసుకున్నాడు. ఈ సంవత్సరం, భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ కూడా విడాకులు తీసుకున్నారు. ధావన్, చాహల్, హార్దిక్ పాండ్యా కూడా వారి భాగస్వాములతో వివాదాల్లో చిక్కుకున్నారు. ఈ క్రమంలో షమీ మాట్లాడుతూ 'దర్యాప్తు చేయడం మీ పని. మమ్మల్ని ఎందుకు ఉరితీయాలనుకుంటున్నారు? మరొక వైపు కూడా చూడండి. నేను క్రికెట్‌పై దృష్టి పెడతాను, వివాదాలపై కాదు' అంటూ సమాధానం ఇచ్చాడు.షమీ ఇటీవలే దులీప్ ట్రోఫీలో తూర్పు జోన్ తరపున ఆడుతూ పోటీ క్రికెట్‌లోకి తిరిగి వచ్చాడు. 34 ఏళ్ల అతను బెంగళూరులో నార్త్ జోన్‌తో జరిగిన మొదటి రోజున 17 ఓవర్లలో 55 పరుగులకు 1 వికెట్ తీసుకున్నాడు. షమీ చివరిసారిగా మే 2న ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2025 ఐపీఎల్ సీజన్ షమీకి మంచిది కాదు. అతను 9 మ్యాచ్‌ల్లో కేవలం 6 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియా కప్‌నకు కూడా అతను జట్టులో ఎంపిక కాలేదు. మార్చిలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతను జాతీయ జట్టు తరపున ఆడలేదు.

## సెంచరీ చేజార్చుకున్న చాలా మంది ఆటగాళ్ళు

క్రికెట్‌లో ఏ ఆటగాడికైనా పరుగులు చేయడం మాత్రమే కాదు జట్టుకు విజయాలు అందించాడా లేదా అనేది ముఖ్యం. ఆటగాడు సెంచరీ సాధిస్తే మాత్రం ఆ మ్యాచ్ మరింత



ప్రత్యేకంగా మారుతుంది. అదే సమయంలో శతకం చేయడంలో విఫలమయ్యే, చివరి నిమిషంలో సెంచరీ చేజార్చుకున్న ఆటగాళ్ళు చాలా మంది ఉన్నారు. వన్డే క్రికెట్‌లో కొందరు ఆటగాళ్లు ఒక్క సెంచరీ చేయకున్నా జట్టు కోసం తమ వంతు సాయంగా పరుగులు సాధించారు. అలాంటి ఆటగాళ్లు ఎవరెవరున్నారో ఇక్కడ తెలుసుకుందాం. ఆ ఆటగాల్లు వన్డే క్రికెట్లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు. కానీ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించారు. సెంచరీ కూడా చేయకుండా వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన టాప్ 7 ఆటగాళ్లలో ఎక్కువ మంది పాకిస్తాన్ ప్లేయర్లు ఉన్నారు. ఈ జాబితాలో ఒక టీమిండియా ఆల్ రౌండర్ కూడా ఉన్నాడు. పాకిస్తాన్ ఆటగాడు మిస్బా-ఉల్-హక్ పేరు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. స్టార్ బ్యాటర్ మిస్బా వన్డేల్లో 162 మ్యాచ్‌ల్లో 43.40 స్ట్రైక్ రేట్‌తో 5,122 పరుగులు సాధించాడు. కానీ %ాణ×%లో మిస్బా అత్యధిక వ్యక్తిగత స్కోరు 96 నాటౌట్. వన్డేల్లో ఒక్క శతకం లేకున్నా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్.పాకిస్తాన్ మాజీ ఆటగాడు వసీం అక్రమ్ పేరు ఈ జాబితాలో రెండో స్థానంలో ఉంది. 356 మ్యాచ్‌లాడిన వసీం అక్రమ్ 3,717 పరుగులు చేశాడు. వన్డేల్లో అక్రమ్ అత్యుత్తమ స్కోరు 86 పరుగులు. స్టార్ పేసర్‌గా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలు అందించాడు. సెంచరీ చేయాలన్న కల మాత్రం నెరవేరలేదు.వన్డేల్లో సెంచరీ లేకుండా అత్యధిక పరుగులు చేసిన మూడో క్రికెటర్ కూడా పాకిస్తాన్ ప్లేయరే కావడం విశేషం. కీపర్ బ్యాటర్ మొయిన్ ఖాన్ 219 వన్డే మ్యాచ్‌ల్లో 3,266 పరుగులు చేశాడు. వన్డేల్లో మొయిన్ ఖాన్ అత్యుత్తమ స్కోరు 72 నాటౌట్. మిడిలార్డర్ లో జట్టుకు కీలకంగా మారి ఇన్నింగ్స్‌లు ఆడాడు. జింబాబ్వేకు చెందిన ఆటగాడు హీత్ స్ట్రీక్ ఈ జాబితాలో 4వ స్థానంలో నిలిచాడు. మీడియం ఫాస్ట్ బౌలర్, ఆల్ రౌండర్ అయిన హిత్ స్ట్రీక్ సెప్టెంబర్ 2023లో మరణించాడు. జింబాబ్వే జాతీయ జట్టుకు 189 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించిన ఈ ఆటగాడు 2,943 పరుగులు చేశాడు. హిత్ స్ట్రీక్ అత్యధిక స్కోరు 79 నాటౌట్ పరుగులు.భారత స్టార్ ఆల్ రౌండర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ప్రస్తుతం వన్డే ఫార్మాట్లో కొనసాగుతున్నాడు. 204 వన్డే మ్యాచ్‌లాడిన జడేజా 32.62 సగటుతో 2,806 పరుగులు చేశాడు. వన్డే క్రికెట్‌లో జడేజా అత్యుత్తమ స్కోరు 87 రన్స్. వన్డేల్లో మరో 138 పరుగులు చేస్తే ఈ జాబితాలో 4వ స్థానానికి చేరుకుంటాడు. జడేజా %ాణ×%లలో 51 సార్లు నాటౌట్‌గా నిలిచి జట్టు విజయాల్లో కీలకంగా మారాడు.న్యూజిలాండ్‌కు చెందిన ఆండ్రూ జోన్స్ ఈ జాబితాలో 6వ స్థానంలో నిలిచాడు. జోన్స్ 87 మ్యాచ్‌ల్లో 35.69 సగటుతో 2,784 పరుగులు సాధించాడు. %ాణ×%లలో ఈ న్యూజిలాండ్ ఆటగాడి అత్యుత్తమ స్కోరు 93 పరుగులు.జింబాబ్వే ప్లేయర్ గై విట్టల్ వన్డే ఫార్మాట్లో ఒక్క సెంచరీ కూడా చేయకుండా అత్యధిక పరుగులు చేశాడు. ఈ జాబితాలో 7వ స్థానంలో విట్టల్ ఉన్నాడు. జింబాబ్వే బ్యాటర్ విట్టల్ 147 మ్యాచ్‌ల్లో 22.54 సగటుతో 2,705 రన్స్ చేశాడు. %ాణ×%లలో ఇతడి అత్యుత్తమ స్కోరు 83 పరుగులు.

## బౌలర్లు ఎవరైనా నాకు ఒక్కటే

టీమ్‌ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ సిక్స్‌లు బాదడంలో చాలా స్పెషల్. బుల్లెట్లలా దూసుకొస్తున్న బంతులను సైతం రోహిత్ స్టాండ్స్‌కు మళ్లించగలడు. ఇక బౌన్సర్‌ను అతడు కొట్టే పుల్ షాట్‌కు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అందుకే అతడికి హిట్‌మ్యాన్ అనే పేరుంది. అలా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన లిస్ట్‌లో రోహిత్ టాప్‌లో ఉన్నాడు. తాజాగా రోహిత్ ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఇందులో అతడికి ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. ఎవరి బౌలింగ్‌లో సిక్స్‌లు కొట్టేందుకు ఆసక్తి చూపిస్తారు? అని యాంకర్, రోహిత్ శర్మను ప్రశ్నించారు. దీనికి హిట్‌మ్యాన్ ఏ బౌలర్ పేరును చెప్తాడు? ఎలా స్పందిస్తాడో అని ఆసక్తిగా చూశారు. కానీ, రోహిత్ ఆన్సర్ అత్యంత ఆసక్తిగా ఉండడం విశేషం. మరి అతడు ఏమన్నాడంటే?"నిజంగా చెబుతున్నా, నేను ప్రతీ బౌలర్ బౌలింగ్‌లో హిట్టింగ్ ఆడడానికి ఇష్టపడతాను. ప్రత్యేకంగా ఫలానా బౌలర్ అని ఏమీ లేదు. క్రీజ్‌లో నా మైండ్‌సెట్ ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. హిట్టింగ్ ఆడేందుకే ఇష్టపడతాను. నా ముందు ఎవరు ఉన్నారు? ఎవరు బౌలింగ్ చేస్తున్నారు? అనేది నేను అస్సలు పట్టించుకోను. ప్రతి మ్యాచ్‌లో ప్రతి బౌలర్‌పైనా ఎదురు దాడి చేసేందుకు ప్రయత్నిస్తాను" అని రోహిత్ రిప్లై ఇచ్చాడు. దీంతో ఆడిటోరియం అంత చప్పట్లతో మార్మోగిపోయింది.అలాగే మరో ఆసక్తికర ప్రశ్నకు కూడా రోహిత్ సమాధానమిచ్చాడు. 'టీమ్‌ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో మీరు సరదాగా, జోకులు వేసుకుని, నవ్వుకోవడానికి ఎవరి రూమ్‌కు వెళ్తారు?' అని అడిగారు. దీనికి రోహిత్ "ఈ విషయంలో ఒకే వ్యక్తి కాదు. నేను అందరితో కలిసిపోతాను. కానీ నవ్వుకునేందుకు మాత్రం శిఖర్ ధావన్ చాలా ఫన్నీగా ఉంటాడు" అని చెప్పాడు. దీంతో రోహిత్- ధావన్ బాండింగ్ బాగుందని హిట్‌మ్యాన్ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అయితే 2013 నుంచి వన్డే ఫార్మాట్‌లో కొన్నేళ్లపాటు రోహిత్- ధావన్ ఓపెనింగ్ చేశారు. ఈ జోడీ జట్టుకు అనేక శుభారంభాలు ఇచ్చింది.రోహిత్ ఇప్పటివరకు ఇంటర్నేషనల్ కెరీర్‌లో 499 మ్యాచుల్లో 637 సిక్స్‌లు బాదాడు. టెస్టుల్లో 88, వన్డేల్లో 344, టీ20ల్లో 205 సిక్స్‌లు ఉన్నాయి. ఇక ఐపీఎల్‌లో 302 సిక్స్‌లు ఉన్నాయి. ఇవి కాకుండా దేశవాళీలో గణాంకాలు కూడా అద్భుతంగా ఉన్నాయి. ఇక అంతర్జాతీయంగా అత్యధిక సిక్స్‌లు బాదిన ప్లేయర్‌గా రోహిత్ టాప్‌లో ఉండగా, విండీస్ దిగ్గజం క్రిస్ గేల్ (553) రెండో స్థానంలో ఉన్నాడు.రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డేల్లోనే ఆడుతున్నాడు. అయితే టీమ్‌ఇండియా తరపున చివరిసారిగా మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడాడు.





## స్వస్తిక్ చికారా అద్భుతమైన ప్రదర్శన

ఉత్తర ప్రదేశ్ ప్రీమియర్ లీగ్ 2025 20వ మ్యాచ్ భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఇందులో లక్నో ఫాల్కన్స్ మీరట్ మావెరిక్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో, రింకు సింగ్ కెప్టెన్సీలో మీరట్ మావెరిక్స్ భారీ విజయాన్ని సాధించింది. మరోవైపు, లక్నో ఫాల్కన్స్ జట్టు పూర్తిగా విఫలమైంది. ఆ జట్టు బౌలర్లు ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయారు. రింకు సింగ్ జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అది సరైనదని నిరూపితమైంది. స్వస్తిక్ చికారా జట్టుకు అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. అతను 31 బంతులు ఎదుర్కొని 55 పరుగులు చేశాడు. ఇందులో 4 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఆ తర్వాత, రుతురాజ్, రింకు సింగ్ మైదానంలో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. రింకు సింగ్ 27 బంతుల్లో 211.11 స్ట్రైక్ రేట్‌తో 57 పరుగులు చేశాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. మరోవైపు, రుతురాజ్ శర్మ 37 బంతుల్లో 74 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. రుతురాజ్ శర్మ తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత, హృతిక్ వాట్స్ చివరి ఓవర్‌లో తుఫాను ఇన్నింగ్స్ ఆడి జట్టును భారీ స్కోరుకు తీసుకెళ్లాడు. హృతిక్ వాట్స్ 437.50 స్ట్రైక్ రేట్‌తో కేవలం 8 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. దీని కారణంగా రింకు జట్టు 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 233 పరుగులు చేయగలిగింది. ఈ ఇన్నింగ్స్‌లో, మీరట్ మావెరిక్స్ జట్టు మొత్తం 17 సిక్సర్లు బాదింది.234 పరుగులకు ప్రతిస్పందనగా, లక్నో ఫాల్కన్స్ 18.2 ఓవర్లలో 140 పరుగులు చేసి ఆలౌట్ అయింది. లక్నో ఫాల్కన్స్ తరపున సమీర్ చౌదరి అత్యధికంగా 46 పరుగులు చేశాడు. అతను తప్ప, ఏ బ్యాటర్ కూడా 30 పరుగుల మార్కును చేరుకోలేకపోయాడు.మరోవైపు, మీరట్ మావెరిక్స్ తరపున ఈ ఇన్నింగ్స్‌లో యష్ గార్గ్, జీషన్ అన్సారీ గరిష్ఠంగా 3-3 వికెట్లు తీశారు. అదే సమయంలో, విజయ్ కుమార్, కార్తీక్ త్యాగి తలా 2-2 బ్యాట్స్‌మెన్‌లను తీసుకున్నారు. దీని కారణంగా ఆ జట్టు 93 పరుగుల తేడాతో విజయం సాధించగలిగింది.



## జాసన్ రాయ్ బీభత్సం..

హండ్రెడ్ లీగ్ 2025 ఇప్పుడు చివరి రౌండ్‌కు చేరుకుంది. ఈ సీజన్‌లో చివరి మ్యాచ్ ఆగస్టు 31న జరుగుతుంది. అంతకుముందు, సదరన్ బ్రేవ్ వర్సెస్ వెల్ష్ ఫైర్ మధ్య జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు సహ యజమాని అయిన %+వీ=% గ్రూప్ జట్టు సదరన్ బ్రేవ్ విజయంతో ఈ లీగ్‌కు వీడ్కోలు పలికింది. ఇంగ్లాండ్ ఓపెనింగ్ బ్యాటర్ ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో నిషేధించబడిన ఈ ఆటగాడు 11 బౌండరీలు కొట్టడం ద్వారా తన జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ సమయంలో, వెల్ష్ ఫైర్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ టామ్ కోహ్లర్ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ కూడా జట్టుకు సహాయం చేయలేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఇంగ్లాండ్ జట్టుకు దూరంగా ఉన్న బ్యాటర్ జాసన్ రాయ్, ది హండ్రెడ్ 2025 చివరి లీగ్ మ్యాచ్‌లో తుఫాన్ హాఫ్ సెంచరీ సాధించాడు. వెల్ష్ ఫైర్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 70 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ సహాయంతో, సదరన్ బ్రేవ్ 100 బంతుల్లో 7 వికెట్లకు 167 పరుగులు చేసింది. ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడిన జాసన్ రాయ్ చేసిన తొలి అర్ధ సెంచరీ ఇది. అతనితో పాటు, లూయిస్ డు ప్లూయ్ 21 బంతుల్లో 30 పరుగులు చేశాడు. వెల్ష్ ఫైర్ తరపున డేవిడ్ పేన్, రిలే మెరెడిత్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో వెల్ష్ ఫైర్ చాలా పేలవమైన ఆరంభాన్ని పొందింది.



## ‘గ్రాండ్ పేరెంట్స్ డే’ని ముందుగానే సెలెబ్రేట్ చేసేందుకు గ్రాండ్ పేరెంట్స్‌కి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్న ‘త్రిబాణధారి బార్బరిక్’ టీం

కొత్త కాన్సెప్ట్, కంటెంటె బెస్ట్ చిత్రాలు వస్తే తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. చిన్న సినిమానా? పెద్ద సినిమా? స్టార్ హీరోలు ఉన్నారా?అన్నది కాకుండా కంటెంట్ ఉందా? అని చూస్తున్న తెలుగు ప్రేక్షకుల ముందుకు ఈ రోజు ‘త్రిబాణ ధారి బార్బరిక్’ చిత్రం వచ్చింది. గత కొన్ని రోజులుగా పెయిడ్ ప్రీమియర్లతో జనాల్లోకి వెళ్లిన ఈ మూవీ ఈ రోజు థియేటర్లలో విడుదలైంది. ఇక ఈ సినిమాకు మొదటి ఆట నుంచే మంచి పాజిటివ్ మౌత్ టాక్ వచ్చేసింది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల ఈ మూవీని నిర్మించారు. మోహన్ శ్రీ వత్స ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇక ఈ చిత్రంలో సత్య రాజ్, ఉదయభాను, వశిష్ట సింహా, క్రాంతి కిరణ్, సత్యం రాజేష్, సాంచీ రాయ్, మేఘన, కార్తికేయ వంటి వారు ముఖ్య పాత్రల్లో నటించారు. ఇక ఈ చిత్రంలో సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎమోషన్స్ ఉన్నా కూడా ఎక్కువగా ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కనెక్ట్ అవుతోంది. ఆడపిల్ల ఉండే ప్రతీ ఫ్యామిలీ చూడదగ్గ చిత్రమే ‘త్రిబాణధారి బార్బరిక్’. ‘త్రిబాణధారి బార్బరిక్’ చిత్రానికి ఎక్కువగా మహిళా ప్రేక్షకులు, ఫ్యామిలీ ఆడియెన్స్ కనెక్ట్ అవుతుండటంతో మేకర్స్ ఓ ఆఫర్‌ను ప్రకటించారు. సెప్టెంబర్ మొదటి వారంలో గ్రాండ్ పేరెంట్స్ డే (సెప్టెంబర్ 7) రాబోతోంది.
ఈ క్రమంలో ‘త్రిబాణధారి బార్బరిక్’ యూనిట్ గ్రాండ్ పేరెంట్స్‌కి ఉచితంగా ఈ మూవీని ప్రదర్శించే నిర్ణయం తీసుకున్నారు. ఆగస్ట్ 30, ఆగస్ట్ 31న ప్రదర్శించే సాయంత్రం ఆటకు మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుంది. రేపు (ఆగస్ట్ 30), ఎల్లుండి (ఆగస్ట్ 31) సాయంత్రం మొదటి ఆటకు వెళ్లే ఫ్యామిలీ ఆడియెన్స్‌లోని నలుగురు మెంబర్లలో తాత, అమ్మమ్మ, నానమ్మలకు ఇలా ఇద్దరికి మాత్రం ఉచిత ప్రవేశం కల్పించనున్నారు. ఈ సినిమా తాత, మవవరాలికి సంబంధించిన కథ కావడం, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఎక్కువగా కదిలిస్తుండటంతో ఈ ఆఫర్‌ను చిత్రయూనిట్ అందిస్తోంది. ఈ కథ అంతా కూడా తాత, మనవరాలి చుట్టూనే తిరుగుతూ సమాజానికి ఓ మంచి సందేశాన్ని ఇస్తుంది.

## సూరి హీరోగా నటించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘మామన్’..

### ఆగస్ట్ 27 నుంచి జీ5 తెలుగు, కన్నడల్లో స్ట్రీమింగ్
### ఆగస్ట్ 8న తమిళంలో స్ట్రీమింగ్.. 27 నుంచి తెలుగు, కన్నడల్లో స్ట్రీమింగ్

భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ OTT ప్లాట్‌ఫారమ్ అయిన ZEE 5 2025లో మరో సూపర్‌హిట్ ప్రీమియర్‌తో ఆడియెన్స్‌ని ఎప్పటికప్పుడు అలరిస్తూనే ఉంది. తాజాగా మరో విజయవంతమైన చిత్రం ‘మామన్’ను ప్రేక్షకులకు అందిస్తోంది. ఆగస్ట్ 8న తమిళంలో ZEE 5 ప్రేక్షకులకు అందిస్తోంది. ఇప్పుడీ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో ఆగస్ట్ 27 నుంచి ZEE 5లో స్ట్రీమింగ్ కానుంది. భావోద్వేగాలు కలగలిసిన కుటుంబ కథా చిత్రంగా ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఇప్పుడు ZEE 5లో స్ట్రీమింగ్ కానుండటంతో మరింత మంది ప్రేక్షకులకు రీచ్ అవుతుంది
ఇన్‌బా(సూరి) చెల్లెలు గిరిజ (శ్వాసిక)కకు పెళ్లై పదేళ్లైనా పిల్లలు పుట్టారు. గిరిజ మొక్కని దేవుడు లేడు. చివరకు ఆమె ఓ బాబుకి జన్మనిస్తుంది. లేక లేక పుట్టిన మేనల్లుడు నిలన్ (ప్రగీత్ శివన్) అంటే ఇన్‌బాకు అమితమైన ప్రేమ. తనను ప్రేమగా లడ్డు అని పిలుచుకుంటుంటాడు. ఇన్‌బా, రేఖను పెళ్లి చేసుకుంటాడు. లడ్డుకి మామ అంటే ఉండే ప్రేమతో అతనితోనే ఉంటాడు. ఇది రేఖకు నచ్చదు. దీంతో ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంది. చివరకు లడ్డు వల్ల ఇన్‌బా, రేఖ విడిపోతారా? ఇన్‌బాపై నిలన్‌కు ఉన్న ప్రేమను రేఖ అర్థం చేసుకుంటుందా? అనే విషయాలను తెలుసుకోవాలంటే మాత్రం జీ5లో స్ట్రీమింగ్ అవుతోన్న ‘మామన్’ సినిమాను చూడాల్సిందే.
ZEE5 గురించి... జీ5 భారతదేశపు



యంగస్ట్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్. మల్టీలింగ్వల్ స్టోరీటెల్లర్‌గా ప్రసిద్ధి పొందింది. మిలియన్ల కొద్దీ అభిమానులను సంపాదించుకుంది. గ్లోబల్ కంటెంట్ పవర్ హౌస్ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (జీఎల్) నుంచి శాఖగా మొదలైంది జీ5. అత్యద్భుతమైన వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫార్మ్ గా పేరు తెచ్చుకుంది. 3,500 సినిమాల లైబ్రరీ ఉన్న ప్లాట్‌ఫార్మ్ ఇది. 1,750 టీవీ షోలు, 700 ఒరిజినల్స్, 5 లక్షలకు పైగా ఆన్ డిమాండ్ కంటెంట్ ఈ సంస్థ సొంతం. 12 భాషల్లో (హిందీ, ఇంగ్లిష్, బెంగాలీ, మలయాళం, తెలుగు, తమిళ్, మరాఠీ, ఒరియా, భోజ్‌పురి, గుజరాతీ, పంజాబీ)లో అందుబాటులో ఉంది.
బెస్ట్ ఒరిజినల్స్, ఇంటర్నేషనల్ మూవీస్, టీవీ షోస్, మ్యూజిక్, కిడ్స్ షోస్, ఎడ్‌టెక్, సినీ ప్లేస్, న్యూస్, లైవ్ టీవీ, హెల్త్, లైఫ్‌స్టైల్ విభాగాల్లో ప్రేక్షకులను రంజింపజేస్తోంది. ఇంత గొప్ప డీప్ టెక్ స్టాక్ నుంచి ఎదిగిన ప్లాట్‌పార్మ్ కావడంతో జీ5 12 భాషల్లో అత్యద్భుతమైన కంటెంట్‌ని ప్రేక్షకులకు అందించగలుగుతోంది.



## కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా విశాల్, సాయి ధన్సికల నిశ్చితార్థం

విశాల్, సాయి ధన్సిక నిశ్చితార్థం ఆగస్ట్ 29న ఘనంగా జరిగింది. విశాల్, ధన్సిక ప్రేమ, పెళ్లి గురించి ఇప్పటికే అధికారిక ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. విశాల్, ధన్సిక ఇద్దరూ కూడా స్టేజ్ మీదే తమ ప్రేమ, పెళ్లికి సంబంధించిన విషయాల్ని ప్రకటించారు. ముందు చెప్పినట్టుగానే ఆగస్ట్ 29న ఈ ఇద్దరి పెళ్లికి అడుగులు పడ్డాయి.

కుటుంబ సభ్యుల సమక్షంలో విశాల్, సాయి ధన్సికల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ మేరకు ఎంగేజ్మెంట్ ఫోటోల్ని విశాల్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో నేడు మా ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది.. అందరి ఆశీర్వాదం మాకు కావాలి అంటూ సోషల్ మీడియాలో విశాల్ తాజాగా వేసిన ట్వీట్, షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

విశాల్ ప్రస్తుతం ‘మకుటం’ అనే మూవీ షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. విశాల్ కెరీర్‌లో 35వ చిత్రంగా రానున్న ఈ మూవీని సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్ బి చౌదరి నిర్మిస్తున్నారు. ‘మకుటం’ మూవీకి రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. సీ బ్యాక్ డ్రాప్, మాఫియా కథతో విశాల్ సరికొత్త యాక్షన్ ఎంటర్టైనర్‌గా ‘మకుటం’ రూపొందు తోందని సమాచారం.
ఇక త్వరలోనే పెళ్లికి సంబంధించిన ఇతర వివరాల్ని విశాల్ ప్రకటిం చనున్నారు. ప్రస్తుతం విశాల్, ధన్సిక ఎంగేజ్మెంట్ సందర్భంగా కోలీవుడ్, టాలీవుడ్ ప్రముఖులు విషెస్ అందిస్తున్నారు.

## "గప్ చుప్ గణేశా" చిత్ర ఫస్ట్ లుక్ & ట్రైలర్ లాంచ్ చేసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ గారు

కేవస్ ఫిలిం వర్క్స్ బ్యానర్ పై సూరి ఎస్ దర్శకత్వంలో కేవస్ హేమ్రాజ్ నిర్మాతగా రోహన్, రిదా జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం "గప్ చుప్ గణేశా". ఈ చిత్రానికి శ్రీ తరుణ్ సంగీతాన్ని అందించగా అంగత్ కుమార్ సినిమాటో గ్రాఫర్ గా పని చేశారు. అంతేకాక ఈ చిత్రంలో అంబటి శ్రీనివాస్, గద్దం నవీన్, అశోక్ వర్ధన్, సోనాలి పాణిగ్రహి, కిషోర్ మారిశెట్టి తదితరులు కీలకపాత్రలో పోషించారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ గారు ఈ చిత్ర ఫస్ట్ లుక్ మరియు ట్రైలర్ లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఈ చిత్ర టైటిల్ గప్ చుప్ గణేశా చాలా బాగుంది. ప్రేక్షకులకు చాలా క్యాచీ టైటిల్ ను చిత్ర బృందం అందించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా నా చేత ఫస్ట్ లుక్, ట్రైలర్ లాంచ్ చేయించిన ఈ చిత్ర బృందానికి ఆల్ ద బెస్ట్ తెలుపుతున్నాను. గతంలో కూడా కేవస్ ఫిలిం వర్క్స్



బ్యానర్పై రిచ్చిగాడి పెళ్లి అనే చిత్రం హేమ్రాజ్ దర్శకత్వంలో విడుదలై మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు హేమ్రాజ్ ఈ చిత్రానికి నిర్మాతక వ్యవహరి స్తున్నారు. ఇటువంటి చిన్న సినిమాలు మంచి విజయం సాధించాలని కోరుకుంటూ మరొకసారి ఈ చిత్ర బృందానికి ఆల్ ద బెస్ట్ తెలుపుతున్నాను" అన్నారు.

చిత్ర నిర్మాత హేమ్రాజ్ మాట్లాడుతూ... "మా చిత్ర ఫస్ట్ లుక్, ట్రైలర్ లాంచ్ చేసిన ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నాను. ఆయన ఎంతో బిజీగా ఉన్న మా కోసం ఆయన సమయాన్ని కేటాయించి మా చిత్రాన్ని సపోర్ట్ చేస్తూ ముందుకు వచ్చినందుకు థాంక్స్" అన్నారు.

చత్ర దర్శకుడు సూరి ఎస్ మాట్లాడుతూ... "మమ్మల్ని సపోర్ట్ చేస్తూ ఆయన సమయాన్ని కేటాయించి మాకు అండగా నిలబడిన ఛాంబర్ సెక్రెటరీ దామోదర్ ప్రసాద్ గారికి మా చిత్ర బంధం తరపున ధన్యవాదాలు" అన్నారు.

నటుడు రోహన్ మాట్లాడుతూ... "మమ్మల్ని మా చిత్ర బృందాన్ని సపోర్ట్ చేస్తూ మా చిత్ర ట్రైలర్ లాంచ్ ఇంకా ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటు న్నాను. ప్రేక్షకులంతా మా చిత్రాన్ని ఆదరించి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటు న్నాను" అంటూ ముగించారు.

ఇక ఈ చిత్రం ఈ విధంగా ఉంటుందని చిత్ర బృందం తెలిపారు. ఒక మొహమాటస్తు డైన వ్యక్తి తన మొహమాటం వల్ల ఎటువంటి ఇబ్బందులు పడతాడో హాస్యపరంగా చూపిస్తూ ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకొనుంది. ఈ కథ హాస్యస్పదంగా, ఆకర్షణీయంగా, ఎంతో ఆహ్లాదంగా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుంది. ముఖ్యంగా ఈ చిత్రంలోని సన్నివేశాలు యువతను కట్టిప డేస్తాయని ఈ చిత్ర బృందం తెలిపారు.
అలాగే ఈ చిత్ర ట్రైలర్ విషయానికి వస్తే... ఒక మొహమాటస్తుడైన వ్యక్తి తన మొహమాటంతో తన ఉద్యోగాన్ని అలాగే తన జీవితంలో ఇతర సన్నివేశా లను ఏ విధంగా ఎదుర్కొంటాడు, తన జీవితంలోకి వచ్చిన తనపై అధికారితో ఎలా మెసులుకుం టాడు అనేది తెలుపుతూ ఎంతో ఫన్నీగా ఉంది. అలాగే అతని క్యారక్టైజేషన్ చూస్తే సహజంగా మనం బయట చూసే ఎంతోమందిని ప్రతిబింబెస్తూ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే విధంగా ఉంది.

ఈ చిత్రం త్వరలో ఒక ప్రముఖ ఓటిటి ప్లాట్ఫారం ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్ర బృందం తెలిపింది.

## ప్రేక్షకులంతా రిలేట్ అయ్యే కథా కథనాలతో "లిటిల్ హార్ట్స్" ఆకట్టుకుంటుంది

### – నిర్మాతలు ఆదిత్య హాసన్, సాయి కృష్ణ


"90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సందర్భంగా మూవీ హైలైట్స్ లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు నిర్మాతలు ఆదిత్య హాసన్, సాయి కృష్ణ.
నిర్మాత ఆదిత్య హాసన్ మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" సినిమా కథ విన్నప్పుడు ఇది నా శైలి రచనతో ఉన్న కథ అనిపించింది. మనమంతా బాగా రిలేట్ అయ్యే కథ ఇది. ప్రేక్షకులు రెండు రకాల కథల్లో లీనమవు తారు. ఒకటి తాము చేయాలనుకు న్నవి చూపించే కథలు, రెండు తాము చేసినవి చూపించే స్టోరీస్. ఇది రెండో తరహా మూవీ. ప్రేక్షకులు తమ లైఫ్ లో కూడా ఇలా జరిగిందే అని సినిమా చూస్తున్నంత సేపు రిలేట్ అవుతారు. కథ విన్నప్పుడు ఒక ప్రేక్షకుడిగా నేనూ ఎంజాయ్ చేశాను. బాగా రిలేట్ అయ్యాను. ఈ సినిమాకు రైటింగ్, ఆర్టిస్ట్ సెలెక్షన్, ఇతర అంతా సాయి మార్తాండ్ చూసుకున్నాడు. రైటింగ్ సైడ్ నా ఇన్వాల్వ్ మెంట్ ఏమీ లేదు. ప్రొడక్షన్ పరంగా నేను ఏ సపోర్ట్ చేయగలనో మాకున్న బడ్జెట్స్ లో చేశాను. నేను ప్రొడ్యూస్ చేస్తున్నాననే విషయాన్ని ఎవరికీ చెప్పలేదు. ఇందులో సీరియస్ లవ్ స్టోరీ ఏం లేదు. టీనేజ్ లో ఉండే ఇమ్మెచ్యూర్ లవ్ స్టోరీ చూపిస్తున్నాం. అది సరదాగా సాగుతుంది. ఈ ప్రేమకథలో పెద్ద ట్విస్ట్ లు ఏమీ ఉండవు. ఒకప్పుడు మనం ఇంత సిల్లీగా ఉన్నామా అనిపిస్తుంటుంది. ప్లెజెంట్ గా ఉంటుంది. ఇప్పుడు మనం ఒక అమ్మాయిని ప్రేమిస్తే అలా వెంటపడం, మెసేజ్ లు పంపము. ఆ పరిణితి మనలో వయసుతో పాటే ఏర్పడుతుంది. "లిటిల్ హార్ట్స్" సినిమాలో సందేశం ఏమీ ఉండదు. నా దృష్టిలో సినిమా అంటే మన కష్టాలను కాసేపు మరిపించి



సంతోషపెట్టేది. మనం నిద్రపోతు న్నప్పుడు ఎలా అన్ని బాధలు మర్చిపోతామో, అలా సినిమా చూస్తున్న రెండు, రెండున్నర గంటల సేపు ప్రేక్షకులు అన్ని ఇబ్బందులు మర్చిపోయి ప్రశాంతంగా బయటకు రావాలి. మూవీలో సాంగ్స్ కూడా ఇలా మనం ఈజీగా రిలేట్ అయ్యేలా డిజైన్ చేశాం. మనం మాట్లాడుకునే మాటలు, సందర్భా నుసారం ఉపయోగించే పదాలే ఉంటాయి. నేను యూకేలో ఉన్నాను. ఇక్కడ చాలా మంది నన్ను కలిసి మేము బాహుబలి తర్వాత కుటుంబ సభ్యులం అంతా కలిసి "90s మిడిల్ క్లాస్ బయోపిక్" చూశామని చెబుతున్నారు. "లిటిల్ హార్ట్స్" కూడా యూఎస్ యూకేలోని వారికి బాగా నచ్చుతుంది. వారు లైఫ్ లో మిస్ అయినవి ఈ మూవీలో చూసి ఎంజాయ్ చేస్తారు. మౌళిని హీరోగా పెట్టుకోవడం వల్ల "90s మిడిల్ క్లాస్ బయోపిక్" తో పోలిక వస్తుందనే భయం లేదు. అలా పోల్చుకున్నా మాకు ఓపెనింగ్స్ ఇంకా ఎక్కువ వస్తాయి. ఈ సినిమాకు డైరెక్షన్ పరంగా నా సూపర్ విజన్ ఏం లేదు. ఎడిటింగ్ దగ్గర మాత్రం ఏ సీన్స్ బాగా వర్కవుట్ అవుతాయి, ఏవి థియేట్రికల్ గా వద్దు అనుకున్నవి సెలెక్ట్ చేశాం. ఓటీటీలో ఫుల్ వెర్షన్ వస్తుంది. కొన్ని నిమిషాల నిడివి ఓటీటీలో పెరగవచ్చు. ఓటీటీ అండ్ థియేట్రికల్ పరంగా చూస్తే స్టార్ కాస్టింగ్ కంటే ఈ కథకు ఎవరు బాగా సెట్ అవుతారో అనేది ఈటీవీ, మా డైరెక్టర్, మా టీమ్ సెలెక్ట్ చేసింది. మౌళి కథ విని నా దగ్గరకు తీసుకొచ్చాడు. నేను విన్నాక మా డైరెక్టర్ సాయి సేమ్ నాలాగే స్క్రిప్ట్ చేశాడు అనిపించింది. ఈ మూవీని చేయాలని ఫిక్స్ అయ్యాం. ఇలాంటి మూవీస్ ను మలయాళం నుంచి డబ్ చేస్తే మనం ఎంజాయ్ చేస్తున్నాం. మన నేటివిటీ చూపించేలా మంచి మూవీ థియేట్రికల్ గా, ఓటీటీకి అవుతుంది అనిపించింది. అన్నారు. నిర్మాత సాయి కృష్ణ మాట్లాడుతూ – వెబ్ సిరీస్ లు ఇలాగే ఉండాలనే ట్రెండ్ ను "90s మిడిల్ క్లాస్ బయోపిక్" బ్రేక్ చేసింది. మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కథ, మనం రిలేట్ అయ్యేలా చేస్తే ప్రేక్షకులు ఎంతగా ఆదరిస్తారో ఆ వెబ్ సిరీస్ ప్రూవ్ చేసింది. ఇప్పుడు లిటిల్ హార్ట్స్ కూడా అలాగే సక్సెస్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాం. ముందునుంచీ ఈ కథను థియేట్రికల్ మూవీ చేయాలనే ప్లాన్ చేశాం. మనకు కోవిడ్ తర్వాత చూస్తే. బాగున్న సినిమాలన్నీ థియేట్రికల్ గా బాగా ఆదరణ పొందాయి. ఈటీవీ విన్ నుంచి లిటిల్ హార్ట్స్ ప్రొడ్యూస్ చేయడం హ్యాపీగా ఫీలవుతున్నాం. కంటెంట్ ను బట్టి ఏది థియేటర్ కు బాగుంటుంది, ఏది ఓటీటీకి బాగుంటుంది అనేది సెలెక్ట్ చేసి ప్రొడ్యూస్ చేస్తున్నాం. ఈటీవీ విన్ నుంచి మరో ఆరు సినిమాలు రాబోతున్నాయి. మూవీలో హీరో హీరోయిన్స్ కు చదువురాదు. చదువు రాని అమ్మాయి, అబ్బాయి మధ్య జరిగే ఫన్నీ స్టోరీ ఇది. వంశీ నందిపాటి, బన్నీ వాస్ గారు ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నారు. దాదాపు 200 థియేటర్స్ లో మా మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సెప్టెంబర్ 3న మూడు సెంటర్స్ లో ఫ్రీ షోస్ ఇంటర్ విద్యార్థుల కోసం వేస్తున్నాం. సెప్టెంబర్ 4వ తేదీ నుంచి పెయిడ్ ప్రీమియర్స్ ప్రదర్శిస్తాం. మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాం. అన్నారు.

## అఖండ-2 విడుదల మరింత ఆలస్యం

విజయవంతమైన ’అఖండ’ చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న ’అఖండ 2: తాండవం’ విడుదల వాయిదా పడింది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడించడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు- నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. ’అఖండ’కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.





Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756